తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

గురువారం

20 నవంబర్ 2025

పేజీలు : 12

Follow :



# పట్ట పగలే చోరీలు

## ఇల్లులు గుల్లవుతున్న వైనం





**గద్వాల, నవంబర్ 19 (జనంసాక్షి) :** పట్టణ రోడ్లపై పోలీసులు గస్తీ కాస్తుంటే, పట్టణ గల్లీలో దొంగలు చోరీలు చేస్తున్నారు. ఇది వింతగా అనిపించినా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న వరుస దొంగతనాలు పట్టపగలే దొంగలు ఇళ్లకు కన్నాలేసి దోపిడీ చేస్తుంటే పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో జోగులాంబ గద్వాల జిల్లా మూడు రాష్ట్రాల సరిహద్దుల ప్రాంతంగా నిలిచి ఉన్నందువలన కాచిగూడ టు గద్వాల్, గద్వాల్ టు కర్నూల్, గద్వాల్ టు రాయచూర్ రైల్వే కనెక్టివిటీ ఉన్నందువల్ల పట్టపగలే దొంగలు తమ విధులు నిర్వహిం చుకుం టున్నారు.

అలా అని పోలీసులు పట్టించు కోవడం లేదు అని అంటే కరెక్టు కాదు,కానీ వీరిని మభ్యపెట్టి తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి గుడికి బడికి పోయి వచ్చేలోగా అరగంట,గంటలో దొంగలు కన్నా లేసి తాళాలు పగలగొట్టి చోరీలు వరుసగా జరుగుతున్నాయి.

అంటే దొంగలు ఎంత ఆరి తేరి ఉండవచ్చు అని అనుకుంటున్నారు. పట్టణ ప్రజలు. పండగా పబ్బాలు వచ్చాయని ఊరెళ్ళితే ఇంట్లో విలువైన వస్తువులు ఉంచుకోవద్దని ప్రభుత్వం స్థానిక పోలీసులు చెబుతూ ఉన్న ప్రజలు మాత్రం నిమ్మకు నీరు ఎత్తునట్లు వ్యవహరిస్తున్నారు. కానీ అది పోలీసులకు సవాల్ గా మారుతుంది. ఏది ఏమైనా పట్టణంలో పట్టపగలే దొంగతనాలు జరగడం పోలీసులు పట్టపగలు రోడ్లపై చలానాలు, డ్రంకన్ డ్రైవులు వేస్తూ కనిపిస్తూ ఉంటారు, దొంగలు కూడా గల్లీలలో, వీధులలో కన్నాలు వేసి తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేస్తూ చివరాకురకు పోలీసులకు చిక్కుతూవున్న ప్రజలు మాత్రం ఆందోళన చెందుతున్నారు. పోలీసులు ఇంకాస్త గస్తీని గట్టిగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉత్సాహభరితంగా క్రికెట్ క్రీడా పోటీలు

**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 19(జనం సాక్షి):** పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో తేదీ 19-11-2025 ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం, మెదక్ పట్టణం లో నిర్వహిం చిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి 17 సంవత్సరాల లోపు బాలురకు క్రికెట్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ప్రారంభోత్స వానికి మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరై ఇరు జట్లకు టాస్ వేసి పోటీలను ప్రారం భించి క్రీడాకారులను పరిచయం చేసుకు న్నారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సభా వేదికను ఏర్పాటు చేసి అత్యాధునిక విద్యుత్ దీపాలతో పాటు సౌండ్ సిస్టంను ఏర్పాటు చేయాలని అలాగే అన్ని క్రీడలను సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేసి క్రీడాకారులకు క్రీడా పరికరాలను అందజేయాలని విన్నవించగా వెంటనే స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్. నాగరాజు ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎంపికైన 17 సంవత్సరాల లోపు బాలురు ఇదే నెల చివరి వారంలో జడ్చర్ల, మహబూబ్నగర్ జిల్లా లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి.ఈ.టి ల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్. నాగరాజు, టోర్నమెంట్ కన్వీనర్ పీడీ మాధవరెడ్డి, పి.డీలు శ్రీధర్ రెడ్డి, శ్యామయ్య, దేవేందర్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.



# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించను

**- మంత్రి జూపల్లి కృష్ణారావు**

**వీపనగండ్ల, నవంబర్ 20 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం, గోవర్ధనగిరి గ్రామాలలో మంగళవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించను అని అన్నారు. రైతు సోదరులు అధికారులకు, మహిళా సమాఖ్య సంఘ సభ్యులకు అన్ని విధాలా సహకరించాలని అన్నారు.రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన ఆరోగ్య పథకాలలో భాగంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ఇది ప్రజాపాలన ప్రభుత్వం అని అన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చిన తర్వాత క్రమ సంఖ్య ప్రకారం బుక్ కీపర్‌కు తెలియజేయాలని అన్నారు. వరుస పద్ధతిలో కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయాలని అధికారులకు, మహిళా మండలి సభ్యులకు తెలిపారు. ధాన్యం తేమ శాతం 17, సన్న రకానికి 14 తేమ శాతం ఉండాలని తెలిపారు. క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రకానికి 2389/- బి గ్రేడ్ ధాన్య రకానికి 2369/- రూపాయలు ప్రభుత్వం రైతు అకౌంట్లో జమ చేస్తుందని అన్నారు. సన్న రకం వడ్లకు అదనంగా 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని అన్నారు. రైతులు వ్యవసాయ అధికారి కార్యాలయంలో తమ బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార పత్రం తీసుకొని వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని అన్నారు.ఆధార్, బ్యాంక్ అకౌంట్ కు అనుసంధానం ఉన్న చరవాణికి ఓటిపి వస్తుం దని వ్యవసాయ అధికారులకు ఓటిపి సంఖ్య చెప్పాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు వల్లభాపురం నారాయణరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి భరత్ రెడ్డి,బొల్లారం సుదర్శన్ రెడ్డి, కావలి మహేష్, ముదిగొండ గోపి, మహిళా మండలి సమాఖ్య అధ్యక్షురాలు ఎత్తం చిట్టెమ్మ, ముత్యాలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలపై పర్యవేక్షణ అవసరం

**- మెదక్‌లో త్వరలో క్యాన్సర్ ఆస్పత్రి - మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 19 (జనం సాక్షి ):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని... అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాకు తగిన గుర్తింపు తేవాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అన్నారు.జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ ) సమీక్ష సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , డిఆర్ఓ భుజంగరావు, డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల ప్రగతి, పథకాల అమలులో ఎదురయ్యే సమస్యలు, వీటి పరిష్కారం, బడ్జెట్ వినియోగం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, నిధుల వినియోగం తదితర అంశాలను సమీక్షించారు. జిల్లాలో అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర పథకాలు వ్యవసాయ, విద్య, ఆర్ అండ్ బి, పీఎంఏవై, జాతీయ గ్రామీణ జీవనోపాధి , రహదారి అభివృద్ధి, ఇతర సంక్షేమ పథకాలు ఎంపీ అధికారులను సమర్థవంతమైన అమలు, ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా కార్యక్రమాలు తీర్చిదిద్దాలని సూచించారు. అభివృద్ధి మిగతా 5లో..

# పాడి క్లీనర్ల వినియోగంతో నాణ్యమైన ధాన్యం




**ఆధునిక పాడి క్లీనర్లతో వరి సేకరణ రైతులకు లాభాలు నాణ్యతకు హామీ**

**1.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 186.40 కోట్ల చెల్లింపులు**

**రాయిలాపూర్ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



## మృతురాలి కుటుంబానికి కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ఆర్థికసాయం

**రేవల్లి, నవంబర్ 19 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ గ్రామానికి చెందిన ఆగమం హేమలత అనారోగ్య కారణంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కర్రోళ్ళ స్వప్న భాస్కర్ తక్షణమే స్పందించి మృతురాలి కుటుంబ సభ్యులకు 5,000 /- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టైలర్ కుమార్, సంధ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రజల ఆరోగ్యం కోసం లయన్స్ క్లబ్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది




**కల్వకుర్తి నవంబర్ 19 (జనం సాక్షి) :** సమాజంలోని అన్ని వర్గాల ప్రజల ఆరోగ్యానికి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి లయన్స్ క్లబ్ ఆమనగల్లు రాంరెడ్డి కంటి ఆసుపత్రి జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. శిబిరానికి 114 మంది వివిధ గ్రామాల నుండి హాజరు కాగా అందులో 15 మందికి ఆపరే షన్ అవసరమని గుర్తించారు. కంటి వైద్య సహాయకులు భావండ్ల వెంకటేష్, వీరమల్ల వెంకటస్వామిలు పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుళ్ల పల్లి శ్రీధర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తమ వంతు సహకారం చేస్తామన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎన్నో వైద్య శిబిరాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి కార్యదర్శి కల్మిచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, ప్రచార కార్యదర్శి దార మౌని గణేష్, మేకల శ్రీనివాసులు, గందే రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్త్రీ శక్తి దివస్

**- ఝాన్సీ రాణి నేటి తరానికి శాశ్వత ప్రేరణ**

**- కల్వకుర్తి నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్**

**కల్వకుర్తి నవంబర్ 19 (జనం సాక్షి) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో వీర వనిత శ్రీ ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి కల్వకుర్తి నగరంలోని న్యూ ఎరా జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ..భారతదేశ చరిత్రలో ధైర్యం, దేశభక్తి, త్యాగం అనే విలువలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన మహానుభావులలో జాన్సీ రాణి లక్ష్మీబాయి స్థానం అగ్రగణ్యంగా నిలుస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ యాదవ్ పాఠశాల యాజమాన్యం, కార్యకర్తలు విద్యార్థినిలు పాల్గొన్నారు.



# వృద్ధ తల్లిదండ్రులను సరైన ఆలనా చేయకుంటే ఫిర్యాదు చేయాలి

**వయో వృద్ధుల గుర్తింపు కార్డుకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి**

**వనపర్తి జిల్లాలో త్వరలోనే ఓల్డ్ ఏజ్ హెూం ఏర్పాటుకు**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి బ్యూరో నవంబర్ 19 జనంసాక్షి**

జిల్లాలో ఎక్కడైనా వృద్ధ తల్లిదండ్రులను తమ పిల్లలు సరైన ఆలనా పాలన నిర్వహించని పక్షంలో వెంటనే ఆర్డీవోకు ఫిర్యాదు చేయాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14567 కు ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.ప్రపంచ వయవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వారోత్సవ ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 12వ తేదీ నుండి వారం రోజులపాటు వనపర్తి జిల్లాలో వయోవృద్ధుల కొరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వయో వృద్ధులకు వారి హక్కుల పై అవగాహన కార్యక్రమాలు, ఆటల పోటీలు, చెస్, వాకథాం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వయవృద్ధుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని గుర్తిస్తూ రాజ్యాంగంలో ఒక ఆర్టికల్లో పేర్కొనడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వము సీనియర్ సిటిజన్ యాక్ట్ తీసుకురావడం జరిగిందని, ఎవరైనా తమ తల్లిదండ్రులను పట్టించుకుంటే ఆర్డీఓ కు ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఆర్డీఓ ఇచ్చిన తీర్పు నచ్చకుంటే కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. వనపర్తి జిల్లాలో ఆర్డీఓ ద్వారా 53 ఫిర్యాదులను పరిష్కరించి వృద్ధ తల్లిదండ్రులకు తమ పిల్లల నుండి ప్రతినెల పరిహారం ఇచ్చే విధంగా తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్డీఓ ఇచ్చిన తీర్పు నచ్చలేదని 5000 నెలకు చాలా ఎక్కువ మేము 1000 మాత్రమే ఇస్తాము అని కొంతమంది కుమారులు కలెక్టర్ కు అప్పీల్ చేసుకున్నట్లు తెలిపారు. అయితే ఆర్డీఓ 5000 ఇవ్వమని తీర్పు ఇస్తే తాను నెలకు 10000 ఇవ్వాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. జిల్లాలో దాదాపు 23 వేల మందికి ప్రభుత్వం ద్వారా వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, ఈ నెలలోనే 95 మందికి కొత్తగా పెన్షన్ మంజూరు చేసినట్లు తెలిపారు. వయో వృద్ధుల పెన్షన్ భార్యకు లేదా భర్తకు ఒకరికే ఇస్తారని ఒకవేళ పెన్షన్ పొందుతున్న దంపతుల్లో భార్య కానీ భర్త కానీ చనిపోతే వెంటనే దరఖాస్తు చేసుకొంటే మిగిలిన వారికి పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మధుమేహం ఉన్న వారికి రేటినోపతి వ్యాధి వల్ల దృష్టి కోల్పోయే ప్రమాదం ఉంటుందని అందువల్ల జిల్లాలోని మధుమేహం వ్యాధిగ్రస్తులకు ఉచితంగా దృష్టి కార్యక్రమం ద్వారా రేటినోపతి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.త్వరలో వయో వృద్ధులకు ఐ.డి. ఒ సి లో ప్రత్యేక క్యాంపు నిర్వహించి రేటినోపతి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. త్వరలోనే జిల్లా వయో వృద్ధులకు పౌష్టికాహారం, ఆరోగ్య సలహాలు ఇచ్చేందుకు ఓల్డ్ ఏజ్ హెూం ప్రారంభించబోతున్నట్లు తెలిపారు.వయో వృద్ధులు ప్రతిరోజూ కనీస వ్యాయామాలు చేసి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు.60 సంవత్సరాల వయస్సు దాటిన వారు వయో వృద్ధుల గుర్తింపు కార్డు పొందేందుకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని గుర్తింపు కార్డు పొందాలని సూచించారు. అనంతరం సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులను శాలువా, మెమెంటో లతో సన్మానం చేశారు. ఆటల పోటీల్లో విజేతలు అయిన వయో వృద్ధులకు ట్రోఫీలను అందజేసి సన్మానం చేశారు. అదనకు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డీఎస్పీ బాలాజీ, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, సీనియర్ సిటిజన్ కమిటి సభ్యులు శంకర్ గౌడ్, నర్సింహులు గౌడ్, హమీద్, శంశోద్దీన్, స్వచ్ఛంద సంస్థ నుండి చిన్నమ్మ థామస్, ఖమర్ రెహమాన్ సైతం వయో వృద్ధుల సమస్యల పై మాట్లాడారు. వయో వృద్ధులు పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 19(జనం సాక్షి)**



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు ఆదేశాలతో బుధవారం శ్రీ. సంతాన వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో విద్యార్థినిలకు ముగ్గుల పోటి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అందరినీ ప్రశంసించారు. విద్యార్థులు కళా నైపుణ్యాన్ని ప్రదర్శి ంచడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులని కొనియా డారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వివిధ స్కూల్ ఉపాధ్యాయులు,ప్రగతి విద్యానికేతన్ స్కూల్, కాకతీయ టెక్నో స్కూల్, విశ్వేశ్వరయ్య మెమోరియల్ హై స్కూల్, శారద హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల,విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు,సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : కాంగ్రెస్



**ఊర్కొండ నవంబర్ 19, (జనం సాక్షి)**

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతులకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఉరుకొండ మండల పరిధిలోని ఊర్కొండపేట,జకినాలపల్లి గ్రామాలలో బుధవారం రోజు ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ వడ్లు కొనుగోలు కేంద్రాలలో కనీస మద్దతు ధరతో పాటు బోనస్ వస్తుందని రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. వరి రకంలో గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2389 రూపాయలు,సాధారణ రకానికి క్వింటాలుకు 2369 రూపాయలుగా మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ అదనంగా అందించనున్నట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకో కుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి మానస,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రవీందర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు, వహిదోద్దీన్, శ్రీనివాసులు, శైబాజ్, శ్రీశైలం, అఖిల్, అశోక్,హరీశ్,రమేష్,ఐకేపీ సభ్యులు మాదవి, నాయకులు పార్వతమ్మ,శశికల, ఖాజాబాను, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ

- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి





**గద్వాల నడిగడ్డ,నవంబర్ 18 (జనం సాక్షి)**
ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి సహచర మంత్రు లతో కలిసి చీరల పంపిణీ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లు, మహిళా సంఘం సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయి ంచిందని ముందుగా గ్రామీణ ప్రాంతాలలో బుధ వారం నుండి నుండి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ, మార్చి ఒకటి నుండి 8వ తేదీ వరకు పట్టణ ప్రాంతాలలో ఇందిరమ్మ చీరలో పంపిణీ నిర్వహించడం జరుగుతు ందన్నా రు. పండగ వాతావరణంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా స్థానిక ప్రజా ప్రతినిధులను భాగ స్వాములు చేస్తూ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చే యాలన్నారు. కోటి మంది మహిళలను కోటీ శ్వరులు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో 80 వేల మంది మహిళా సభ్యులు ఉండగా, జిల్లాకు 86 వేల చీరలు అందినట్లు తెలిపారు. ఈ చీరలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో అన్ని గ్రామాలకు పంపిణీ చేసి ఏపీఎం,గ్రామ కార్యదర్శులు మహిళా సంఘం సభ్యుల పరస్పర సహకారంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పంపిణీ కార్యక్రమం నిర్వహించాల న్నారు. పంపిణీ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతి నిధులను ఆహ్వానించాలని వారి సమక్షంలో పండగ వాతావరణంలో పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రతి లబ్ధిదారుని ఫోటోతో పాటు ఆధార్ నెంబరు సేకరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులను కోటీశ్వ రులు చేయాలని లక్ష్యంతో విరివిగా వడ్డీలేని బ్యాంకు రుణాలను అందించడం జరుగుతుందని, వారి ఆర్థిక అభివృద్ధి కోసం బస్సులు పెట్రోల్ బంకులు సోలార్ ప్లాంట్‌లు కూడా జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ప్రభు త్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసు కొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారా యణ, నర్సింగరావు,జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, అడిషనల్ డిఆర్‌డిఓ శ్రీనివాస్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు ప్రభావతి, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# బాలల బంగారు భవిష్యత్తు ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 19 (జనం సాక్షి):**
జిల్లాలోని బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బుధవారం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్‌లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలె క్టర్ ముఖ్య అతిథిగా హాజరై స్ఫూర్తిదాయక అభిప్రాయం తో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ బాలల హక్కుల సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, ఎస్. డీ.సీ రాజేందర్ గౌడ్, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, డీ పీ ఆర్ వో ఎం.ఏ. రషీద్, ఇతర శాఖల జిల్లా అధికారులు, డిసిపివో కరిష్మా , చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వకర్త నర్సింహులు, జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సఖి సిబ్బంది ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను విజయానికి మొదటి అడుగు

**డిఆర్డిపి ఈజీ ఎంఎంట్రైనర్ మహేష్**



**మల్దకల్ నవంబర్ 19 (జనంసాక్షి)**
ప్రతిరోజూ వ్యాయామం,ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యంతో పాటు చదువులోనూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చని డిఆర్డిపి ఈజిఎంఎం ట్రైనర్ మహేష్ అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మల్దకల్ మండలంలోని అమర వాయి జడ్పీహెచ్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకుస మయపా లన -ప్రేరణ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ట్రైనర్ మహేష్ నిర్వహించారు.చదువుకునేటప్పుడు మొబైల్ ఫోన్,టీవీ వంటివాటికి దూరంగా ఉండాలని సూచించారు.మధ్య మధ్యలో చిన్న విరామం తీసుకుంటూ చదవడం వల్ల ఏకాగ్రత నిలకడగా ఉంటుందని చెప్పారు. పనులను వాయిదా వేయకుండా ముందుగానే ప్రణాళికతో చదవడం అవసరమని, వారంలో ఒక రోజు తప్పనిసరిగా రివిజన్ కోసంకేటాయించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాత ప్రశ్న పత్రాలు,మాక్ టెస్టులను ప్రాక్టీస్ చేయడం ద్వారా చదివిన విషయాలు మెదడులో బలంగా నిలుస్తాయని తెలిపారు. సమతుల్య ఆహారం తీసుకుంటూ,సమయపాలన పాటిస్తూ,ముఖ్యమైన విషయాలకు ప్రాధాన్యత ఇస్తూ చదివితే తప్పకుండా విజయాన్ని సాధించవచ్చని మహేష్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జి హెచ్‌ఎం వి.నరేష్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆరోగ్య బీమా ప్రతి ఒక్కరి జీవితానికి ధీమా

**అదనపు ఎస్పీరియాజ్ హుల్ హక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 19 (జనం సాక్షి):**
ఆరోగ్య భీమా ప్రతి ఒక్కటి జీవితానికి ధీమా ఇస్తుందని నారాయణపేట అదనపు ఎస్పీ రియాజ్ అన్నారు. హెచ్డిఎఫ్సి,యాక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో హోం గార్డ్ సిబ్బందికి ఆరోగ్య భీమాపై బుధవారం అవగాహన కపించారు. హోం గార్డ్ సిబ్బంది ఆరోగ్య, ప్రమాద బీమా దృష్ట్యా ఏదైన అనారోగ్య సమస్య ఏర్పడితే విధి నిర్వహణలో అనుకోని సంఘటనలో ప్రమాదం జరిగేతే వారి కుటుంబానికి ఆర్థిక బీమా,ఆరోగ్య బీమాకు సంబందించి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచలన మేరకు హెచ్.డి.ఎఫ్.డి, యాక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యయంలో అడిషనల్ ఎస్పీ రియాజ్ హుల్ సమక్షంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో హోం గార్డ్ సిబ్బందికి ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యల పైన అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ హెచ్డిఎఫ్సి యాక్సిస్ బ్యాంకులలో ఖాతా కలిగిన సిబ్బంది ప్రతి సంవత్సరానికి 11,650 రూపాయలు ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లిస్తే కుటుంబంలోని నలుగురు( భార్య ఇద్దరు పిల్లలకు)33 లక్షల వరకు ఆరోగ్య భీమా వర్తిస్తుందని తెలిపారు. అలాగే హెచ్డిఎఫ్సి,యాక్సస్ బ్యాంకులలో శాలరీ అకౌంట్ కలిగి ఉండి ప్రతి నెల డెబిట్ కార్డు వినియోగిస్తే అనుకోని సంఘటనలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకి 30 లక్షల వరకు ఆర్థిక భీమా వర్తిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆరోగ్య బీమా అనేది ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పైన దృష్టి సరించాలని ఏదైనా అనుకోని సంఘటనలు జరిగిన, ఆరోగ్య సమస్యవస్తే ఇలాంటి బీమాలు ఎంతో దోహదపడుతాయన్ని తెలిపారు. అలాగే ఆర్థిక భద్రత పైన దృష్టి సరించాలని, సులువుగా లోన్ ఇస్తామని ఆశ చూపే యాప్ లలో లోన్లు తీసుకోవడం వల్ల అదిక వడ్డీలు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తారని, అలాంటి యాప్ లలో లోన్లు తీసుకోని ఇబ్బందులకు గురి కాకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇలాంటి బీమాలు ఎంచుకోవడం వల్ల మీరు మీ పైన ఆధారపడిన కుటుంభం సభ్యులకు ధీమా కలిగి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెూంగార్డు ఇంచార్జ్ ఆర్ ఎసీ మద్దయ్య,ఆర్ ఎస్సై లు శ్వేత, శిరీష, హెచ్డిఎఫ్సి బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ అధికారులు, సిబంది, హెూం గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ విజయంలో మండల కాంగ్రెస్ నాయకుల పాత్ర



**వీపనగండ్ల, నవంబర్ 19 (జనం సాక్షి)**
ఈనెల 14వ తేదీన ఎన్నికల సంఘం ప్రకటించిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందిన విషయం తెలిసిందే. నవీన్ యాదవ్ విజయం కోసం వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి విజయంలో తమ వంతు పాత్ర పోషించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత జిల్లా ఎంపిటిసిల పోరం మాజీ అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, బసవరాజు గౌడ్, భరత్ రెడ్డి, పాము రాజశేఖర్,గోపి, కల్వరాల కాంగ్రెస్ నాయకులు వెంకట రాజయ్య, వెంకటేష్ ఇంటింటికి తిరుగుతూ గల్లి గల్లీలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు సమిష్టిగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశామని అన్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

- అయ్యప్ప ఆలయ నిర్మాణానికి ఉచితంగా స్థలం
- మాజీ ఎంపీటీసీ బైసాని విజయలక్ష్మి వెంకటేశం గుప్తా

**హత్నూర, నవంబర్ 19 (జనం సాక్షి)**



మండలంలోని కాసాల గ్రామ శివారులో గల హనుమాన్ మందిరం వద్ద నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయం ఆవరణలో గురు స్వామి కన్నయ్య పంతులు ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మాలా దారులు అయ్యప్ప స్వామి గీతాలను ఆలపిస్తూ భక్తి పారవశ్యం లో మునిగిపోయారు. భజనలు, సంకీర్తనలు, అయ్యప్ప నామ స్మరణతో ఆ ప్రాంతం మారుమోగింది. ఈ సందర్భంగా అక్కడ నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి,సుబ్రహ్మణ్య స్వామి,విఘ్నేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి కావలసిన భూమిని దానం చేసేందుకు మాజీ ఎంపీటీసీ బైసాని విజయలక్ష్మి వెంకటేశం గుప్తా ముందుకొచ్చారు. పడిపూజ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి,మాజీ సర్పంచి రాణిరాచంద్రారెడ్డి సమక్షంలో,గురు స్వామి కన్నయ్య పంతులు ఆధ్వర్యంలో 30 గుంటల భూమిని ఆలయ నిర్మాణానికి దానం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు.కార్యక్రమంలో కొన్యాల నర్సింహారెడ్డి, రాంచంద్రారెడ్డి,వాగులగడ్డ శ్రీనివాస్ రెడ్డి,కొన్యాల వెంకటేశం, సతీష్,శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**నిజాంపేట్ నవంబర్ 19 (జనం సాక్షి) :** నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన నజీర్ హైమద్, కొత్తపల్లి గ్రామానికి చెందిన రామయ్య కు ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు. వారితోపాటు మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ ఎంపీటీసీ రాములు, మాజీ ఉపసర్పంచ్ రామ్ చందర్ పటేల్, తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాల నివారణపై అవగాహన ప్రతిజ్ఞ

**నిజాంపేట్,నవంబర్19(జనం సాక్షి):** మండల ఎంపీడీఓ కార్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం మాదకద్రవ్యాల నివారణపై అవగాహన ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల వల్ల కుటుంబాలు, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ సంగ్రామ్ మాట్లాడుతూ యువతను తప్పుదారి పట్టించే మాదకద్రవ్యాలకు గట్టి చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మాదకద్రవ్యాలను ఉపయోగి చకూడదనే స్పష్టమైన అవగాహన సమాజంలో పెంపొందితేనే శాశ్వత నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది, గ్రామ ప్రతినిధులు, స్థానిక ప్రజలు కలిసి మాదకద్రవ్యాలను ఎదుర్కొని, వాటి నిర్మూలనలో భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, డాక్టర్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు ,స్థానిక స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.




# క్రీడల్లో ప్రతిభచాటిన గీతం విద్యార్థులు







**పటాన్చెరు నవంబర్18(జనంసాక్షి)**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సంస్థకు కీర్తిని తెచ్చి పెడుతున్నారు. ఆయా ఈవెంట్లలో పతకాలను గెలుచుకుని ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. చెన్నైలోని జేఎన్ఎల్ఎస్ లో జరిగిన 'ది చీఫ్ మినిస్టర్స్ ట్రోఫీ గేమ్స్' రాష్ట్ర స్థాయి పోటీలలో సీఎస్ఈ తొలి ఏడాది విద్యార్థి మండలపు శ్రీశాంత్ స్ట్రీట్ ఫైటర్ 6లో రజత పతకాన్ని సాధించారు. మరో అద్భుతమైన విజయంలో, బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి రుషికేశ్ మార్కా హైదరాబాదులోని హైటెక్ సిటీలో నిర్వహించిన వీవైబీ యాక్టివ్ సీనియర్ టోర్నమెంట్ 2025–26లో (బ్యాడ్మింటన్) పురుషుల సింగిల్స్ లో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. అదే టోర్నమెంటులో పురుషుల డబుల్స్ లో బీబీఏ (ఎఫ్ఎం) తొలి ఏడాది విద్యార్థి ఆయుష్ తో కలిసి రజత పతకాన్ని కూడా సాధించారు. వీటిని




అదనంగా, ఇటీవలే బీ.ఆర్క్ మొదటి సంవత్సరం విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్ల, భారతీయ పికిల్ బాల్ జాతీయ పోటీలలో 18 ఏళ్ల బాలికల రాష్ట్ర జట్టు ఈవెంటులో బంగారు పతకాన్ని గెలుపొందిన విషయం విదితమే. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, డైరెక్టర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వి.ఆర్. శాస్త్రి, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి విజేతలను అభినందించడంతో పాటు వారి నిబద్ధత, కృషి, క్రీడా నైపుణ్యాన్ని ప్రశంసించారు. ఈ విజయాలు వివిధ అథ్లెటిక్ విభాగాలలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించడానికి, యువ ప్రతిభను పెంపొందించడానికి గీతం అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

## కాంగ్రెస్ పాలనలో కుంటుపడిన ఆలయ అభివృద్ధి : సిపిఎం

**కొమురవెల్లి (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కొమురవెల్లి మల్లన్న ఆలయ అభివృద్ధి కుంటుపడిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి విమర్శించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మల్లన్న ఆలయ అభివృద్ధిని పట్టించుకున్న నాధుడే లేడన్నారు. అభివృద్ధి అంతా తామే చేస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు తేవడంలో విఫలమయ్యారని అన్నారు. కనీసం పాలక మండలి ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును తప్పుపట్టారు. పాలకమండలి లేకపోవడంతో భక్తులకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, అందరూ వ్యక్తిగత లాభాపేక్షతో పని చేస్తున్నారని ఆరోపించారు. జాతర సమయంలో రహదారులు మూసివేయడంతో స్థానిక పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికోసం కాలువ రోడ్డు మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని చెప్పారు. గత ప్రభుత్వంలో



మొదలుపెట్టిన అభివృద్ధి పనులు ఏళ్లు గడుస్తున్న 50 గదుల, క్యూ కాంప్లెక్స్ పనులు ఇప్పటికి అందుబాటులోకి రావడానికి ప్రత్యేక చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఆలయ భూములన్నీ అన్యాక్రాంతమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తాడూరు రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, నాయకులు తేలు ఇస్తారీ, బక్కల్లి బాలకిషన్, తాడూరి మల్లేశం. బాలస్వామి, నీల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న పటాన్చెరులో వందేమాతరం 150 వసంతాల సంబురాలు

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు నవంబర్19(జనంసాక్షి)**

వందేమాతర గీతం రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు డిసెంబర్ 1న పటాన్చెరు పట్టణంలో 30 వేల మంది విద్యార్థులతో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్, ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నినాదంగా మారిన వందేమాతరం గేయం కేవలం పాట మాత్రమే కాకుండా దేశభక్తి, ఐక్యత, త్యాగం, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. బంకిమ్ చంద్ర చటర్జీ రాసిన ఈ గేయం స్వాతంత్ర్య సమరయోధుల నుంచి పాఠశాల విద్యార్థుల వరకు, తరతరాలను దేశ ప్రేమతో ప్రేరేపించిందని ఉద్ఘాటించారు. అదే విధంగా వందేమాతరం మన దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే నిత్య చైతన్య గేయమని అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 1వ తేదీన పటాన్చెరు పట్టణంలోని నోవాపాన్ పరిశ్రమ సమీపంలోని మైదానంలో ఉదయం



10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు,. సామూహిక గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి,. జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎంపీడీవో యాదగిరి, మండల విద్యా శాఖ అధికారులు రాథోడ్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పథకాలపై పర్యవేక్షణ అవసరం



కార్యక్రమాలపై ఫీల్డ్ లెవల్ మానిటరింగ్ పెంచాలని, ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశములో చర్చించిన నూతన అంశాలు, పరిష్కరించాల్సిన సమస్యలు, శాఖల సూచనలు తదితర అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని బాధ్యత వహించే అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ తో మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, మెదక్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు.

ప్రజల్లో క్యాన్సర్ పట్ల అవగాహన పెంపొందించడానికి భారత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఇందులో భాగంగా మెదక్ లో నూతన క్యాన్సర్ హాస్పిటల్ ను నిర్మాణం చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక చొరవతో 1000 గజాల స్థలం ఏర్పాటు చేసే విధంగా పటిష్ట కార్యచరణ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, కొత్త పథకాలు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా దిశ కమిటీ లో చర్చించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ఉన్న నేషనల్ హైవే అంశాలు అటవీ శాఖ అనుమతులు నరసాపూర్ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న నేషనల్ హైవే 765 డి.జి రోడ్డుకు సంబంధించి, గుమ్మడిదల నర్సాపూర్ ఎలివెంటల్ క్యారిడార్ డి. పి. ఆర్ సంబంధించి చర్చించడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ సంస్థల యాజమాన్యాన్ని ఒప్పించి మొట్టమొదటిసారిగా దేశంలోనే ఏ జిల్లాలో ప్రారంభం కాని విధంగా మెదక్ జిల్లాలో 1000 గజాల స్థలం లో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మించి క్యాన్సర్కు చికిత్సలు అందించే విధంగా జిల్లా కలెక్టర్ గారి చొరవతో త్వరితగతిన ఈ కార్యక్రమం ముందుకు పోతుందన్నారు. దేశంలోనే 736 జిల్లాలో ఎక్కడా ప్రారంభం కానీ ప్రిలిమినరీ క్యాన్సర్ టెస్టింగ్ మెదక్లో ప్రారంభం కావడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణనిధి డిపాజిట్ల పథకం"లో మెరుగైన వడ్డీ

**డీసీసీబీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటేశం**



**న్యాల్ కల్, నవంబర్ 19, (జనం సాక్షి) :** కేంద్ర, రాష్ట్ర పరిధిలో కొనసాగుతున్న ప్రభుత్వ బ్యాంకుల కంటే.. డిసిసిబి బ్యాంకులో డిపాజిట్లు చేపడితే.. అధిక మొత్తంలో వడ్డీని పొందవచ్చని, ఈ మేరకు ఖాతా దారులు.."స్వర్ణనిధి పథకం" ద్వారా డిపాజిట్లు పొందవచ్చని సంగారెడ్డి జిల్లా డిసిసిబి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటేశం స్పష్టం చేశారు. బుధవారం న్యాల్ కల్ లోని డిసిసిబి బ్యాంక్, సహకార సంఘం, హద్నూర్ లోని సహకార సంఘాన్ని స్థానిక బ్రాంచ్ మేనేజర్ ధనరాజ్ తో కలసి పరిశీలించారు. జిల్లాలో 49 డిసిసిబి బ్యాంకులకు గాను దాదాపు ఐదున్నర లక్షలకు పైగా ఖాతాదారులు ఉన్నారని.."స్వర్ణనిధి పథకం" ద్వారా ఖాతా దారులు డిపాజిట్లను చేపడితే.. 60 సంవత్సరాలు పైబడిన ఖాతాదారులకు 8.25 వడ్డీ, ఇతర ఖాతాదారులకు 7.75 వడ్డీ సమకూరనుందని ఏజీఎం స్పష్టం చేశారు. డిపాజిట్ చేసిన 444 రోజుల అనంతరం వడ్డీ వారి వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ సువర్ణ.."స్వర్ణనిధి పథకాన్ని" ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక బ్యాంకులో అర్హత కలిగిన ఖాతాదారులకు వ్యవసాయ, వ్యవసాయ మార్టేజ్, గృహ, వ్యాపార, బంగారు ఆభరణాలపై రుణాలను ఇవ్వనున్నట్లు ఏటీఎం తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, సహకార సంఘం సిబ్బంది బసవరాజ్ పాటిల్, సంతోష్, ప్రశాంత్, భాను, తదితరులు ఉన్నారు.

# రోడ్డును ఆక్రమించి దుకాణాదారులు

**మున్సిపల్ అధికారుల చేతివాటం**
**వివక్ష చూపుతున్న పోలీస్ అధికారులు**





**జహీరాబాద్ టౌన్, నవంబర్ 19 (జనం సాక్షి)**

జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ వసతి గృహం ముందు రహదారిపై పలుదుకాణాలు చాలా సంవత్సరాల నుండి వున్నాయి. గతంలో అనేక పర్యాయాలు అధికారులు తీయించడానికి ప్రయత్నించారు కానీ కొంతమంది అధికారులకు మరియు కొంతమంది దళారులకు ఇష్టంలేక చూసి చూడనట్లుగా వ్యవహరించారు.రహదారిపై వున్న ఈ దుకాణాలకు డిమాండ్ ఎక్కువ కావడం వల్ల మున్సిపల్ అధికారులు,ఇతర అధికారులు లక్షల రూపాయలు దండుకోవడం వల్ల వీటి జోలికి వెళ్లడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రతి రోజు లక్షల మంది పాదచారులు,వాహన దారులు ఈ రహదారి వెంట తిరుగుతుంటారు,వీరు ఈ రోడ్డు ప్రక్కన వున్న దుకాణాల వల్ల ట్రాఫిక్ అంతరాయాన్ని ఎదుర్కొంటున్నారు. కానీ వీటి గురించి ఏ అధికారి పట్టించుకోవడం లేదని ప్రజలు నెత్తి నోరు కొట్టుకుంటున్నారు. గతంలో పోలీస్ శాఖవారు శ్రీనివాస్ థియేటర్ నుండి రహదారికి ఇరుపక్కలా దుకాణా దారులు దుకాణాల ముందు మెట్లు కానీ,రేకుషెడ్డులు వేసిఅక్రమించిన వాటిని బుల్డోజర్లతో తొలగించారు. బుల్డోజర్లను చూసి కొందరు పట్టణ ప్రజలు సంబర పడ్డారు.దీనిని కొందరు దుకాణదారులు వ్యతిరేకించగా రహదా రిపై ట్రాఫిక్ ఇబ్బదులు ఎక్కువ కావడంవల్ల రహదారిపై వున్న అన్ని అక్రమ నిర్మాణాలను తొగిస్తున్నామని నచ్చజెప్పడంతో,మన జహీరాబాద్ లో ట్రాఫిక్ సమస్య తొలిగిపోతుందని సంబ రపడ్డారు దుకాణదారులు, ప్రజలు.మొదటి రెండు రోజులు బ్లాక్ రోడ్ వరకు అతిక్రమణలను తొలగించారు.మూడవరోజు బుల్డోజర్ కనపడక పోవడం,ప్రభుత్వ వసతి గృహం ముందు రోడ్డుకు ఇరుప్రక్కల అతిక్రమణలు అలాగేవుండటంతో ప్రజలు అవాక్కయ్యారు. అధికారులకు లక్షల రూపాయలు అందడంవల్ల వీటిని తొలగించడ ంలేదని వాపోయారు.మరికొందరు వివక్ష చూపుతున్నారని,మరికొందరు వారివెనుక పెద్ద పెద్ద నాయకులు వున్నారని,మరికొందరు వారంటే భయం అని గుసగుసలాడుతున్నారు.పది రోజులక్రితం ఆదర్శనగర్ వెళ్లే దారికి ఇరుపక్కలా వున్న వాటిని పోలీసువారు బుల్డోజర్లతో తొలగించారు.తమ ఇంటిముందు సొంతడబ్బుతో మెట్లు,సీసీ రోడ్డు ను తమ గల్లీలో నిర్మించుకుంటే బుల్డోజర్లతో తవ్వేశారని,మరి రోడ్డుపై రోడ్డును ఆక్రమించుకొని దుకాణాలు నిర్మించుకున్నా వాటిని ఎందుకు తొలగించడంలేదని ప్రశ్నించారు. అధికారులు అమాయకులపైనే ప్రతాపం చూపుతారని వాపోయారు.ఇప్పటికైనా అధికారులు తేరుకొని ప్రధాన రహదారి పైన,లతీఫ్ రోడ్,బ్లాక్ రోడ్,తహసీల్దార్ రోడ్ ఇతర జనం రద్దీగా వున్న దారులలో అక్రమంగా నిర్మించిన వాటిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఈజీఎస్.."పనులను వేగవంతం చేయండి"..!

**డిఆర్డీఏ ఏపీడీ పూజ**

**న్యాల్ కల్, నవంబర్ 19, (జనం సాక్షి) :** జాతీయ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) పనులను మరింత గా వేగవంతం చేయాలని, చేపట్టిన పనులు నాణ్యతగా ఉండాలని సంగారెడ్డి జిల్లా డిఆర్డీఏ ఏపీడీ, ఎన్ ఆర్ ఈజీఎస్ ఇన్చార్జ్ పూజ ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఉపాధి హామీ పనుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. 2026 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టనున్న పలు పనుల నిర్వహణపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారులతో గ్రామాల వారిగా సమీక్ష నిర్వహించారు. రానున్న నాలుగు నెలల వ్యవధిలో సామూహిక మరుగుదొడ్లు, నర్సరీల ఏర్పాట్లు, తాత్కాలిక మట్టిరోడ్ల నిర్మాణం, తదితర "పనుల జాతరపై" సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పథకం నియమ నిబంధనల మేరకు పనులు చేపట్టాలని, ఏమాత్రం చేపట్టిన పనులు నాణ్యత లోపించిన, తూతూ మంత్రంగా పనులు చేపట్టిన సంబంధిత పంచాయతీరాజ్, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులపై శాఖా పరమైన చర్యలు తప్పన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షగుఫ్తా ఇఫ్ఫత్, ఎంపీఓ సౌజన్య, ఏపీఓ రంగారావు, ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారులు హాజరయ్యారు.

## అంతరంలో జాతర ఉత్సవాలలో అపశృతి..

**- స్నానం కోసం వెళ్లి గుండంలో పడి వ్యక్తి మృతి**



**మునిపల్లి నవంబర్ 19 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని అంతారం గ్రామంలో జరుగుతున్న జాతర ఉత్సవాల్లో అపశృతి చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే మునిపల్లి మండలంలోని అంతారం గ్రామంలో గత 5 రోజులుగా జీవన్ముక్త పాండురంగడి ఉత్సవాలు జరుగుతున్నాయి. జాతర ఉత్సవాలకు హాజరైన భక్తుడు జహీరాబాద్ మండలంలోని కాసింపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి దానసీరి తుకారాం గుండంలో స్నానం చేయడానికి వెళ్లి మృతిచెందాడు. మృతుడు వేసుకున్న బట్టలు గుండం బయట ఉండడంతో స్థానికులు గమనించి గుండంలోని నీళ్లు తొలగించి చూడగా వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని గమనించారు. సమాచారం మునిపల్లి పోలీసులకు ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతి చెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారణ చేపట్టారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# వింజపల్లి కొత్త చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ

**నవంబర్ 19:(జనం సాక్షి):** మండలంలోని వింజపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వింజపల్లి గ్రామ కొత్త చెరువులో 54,000 చేప పిల్లలను పంపిణీ చేసిన కోహెడ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల- జయరాజ్,వింజపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లు శెట్టి సుధాకర్,బద్దం తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రాల రాజేశ్వర్ రెడ్డి మరియు ముదిరాజు సంఘం సభ్యులు పెసరు కొమురయ్య,పెసరు రామచంద్రం, రాజు,గుడిపల్లి పర్శరాములు, సది,రాజు తదితరులు పంపిణీ పాల్గొన్నారు.



## పీఏసిఎస్ చైర్మన్ పదవి కాలం పొడగింపు

**రేగోడ్, నవంబర్19 (జనంసాక్షి):**



పిఎసిఎస్ చైర్మన్ పదవీకాలం పొడగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు రేగోడు సొసైటీ చైర్మన్ రాజు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మళ్లీ పిఎసిఎస్ చైర్మన్, సొసైటీ డైరెక్టర్లకు తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు పదవీకాలం కొనసాగించాలని మధ్యంతర ఆదేశాలు జారీ చేసినట్లు రాజు యాదవ్ తెలిపారు. సొసైటీ విధులు నిర్వర్తించడానికి సొసైటీ ప్రయోజనాలకు అవసరమైన అన్ని చర్య లు తీసుకోవడానికి అవకాశాలు ఇచ్చినట్లు రాజు యాదవ్ తెలిపారు.

## ఎంపిడిఓ కార్యాలయం తనిఖీ



**అల్లాదుర్గం నవంబర్ 19 (జనంసాక్షి)**

అల్లాదుర్గం ఎంపిడిఓ కార్యాలయాన్ని జిల్లాపరిషత్ డిప్యూటీ సిఈఓ గీత తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో బాగంగా కార్యాలయంలో రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో, ఎన్ఆర్ఈజి ఎస్ టెక్నికల్ అసిస్టెంట్‌లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వేద ప్రకాష్ రెడ్డి,సూపరిండెంట్ చంద్రశేఖర్ ,ఎంపీఓ ,లింగప్ప ,ఏ పి ఓ,సుధాకర్, జూనియర్ సహాయకులు సజ్జాద్ అలీ ,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా కె. శంకర్

**సంగారెడ్డి, నవంబర్ 19 (జనం సాక్షి)**



సంగారెడ్డి జిల్లా ఆందోల్ తాలుకా స్థాయి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా చౌటకూర్ ఎంపీడీవో కే. శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెలకు బుధవారం నిర్వహించిన సమావేశంలో తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అందోల్ తాలూకాస్థాయి అందోల్, పుల్కల్ , చౌటకూర్ , వట్పల్లి, మండలాలకు సంబంధించి అధ్యక్షులుగా శంకర్ ఎంపికయ్యారు. సీనియర్ సహాయకులు ఈఈ పిఆర్ డివిజన్ అందోల్ పి. విట్టల్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా, ట్రెజరర్‌గా టి.శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్‌గా కే.రాములు పర్యవేక్షకులు, మహిళా వైస్ ప్రెసిడెంట్‌గా కే.శైలజ జూనియర్ నాయకులు, జాయింట్ సెక్రటరీలుగా గులాం మహమ్మద్ ఖాన్ జూనియర్ సహాయకులు, బి శ్రీకాంత్ కన్నా జూనియర్ సహాయకులు, ఆర్గనైజేషన్ సెక్రటరీలుగా పి.శివసాగర్, జూనియర్ సహాయకులు , ఎన్ వినయ్ సాగర్ జూనియర్ నాయకులు, డిస్టిక్ కౌన్సిల్ మెంబర్లుగా పి.వి రామకృష్ణారెడ్డి, సీనియర్ సహాయకులుగా పి.శ్రీనివాస్ టైపిస్టు జి.రాధిక సీనియర్ సహాయకులు, జి. మల్లికార్జున్ జూనియర్ సహాయకులు, ఎం మాణిక్ ప్రభాకర్, పి రమేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు సూర్యకాంత్, జిల్లా సెక్రెటరీ రఘు, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, నాగేందర్, సుభాష్ ఎన్నికల అధికారిగా బి కృష్ణ ఎంఈఓ అందోల్ ఎంపీడీవో రాజేష్ పాల్గొన్నారు.



# మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి

### ఆడబిడ్డ లకు సారెగా ఇందిరమ్మ చీర
### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 19 (జనం సాక్షి):**

ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పైన.. సచివాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా..ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ....ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు.

ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు.

వీసీ అనంతరం లికలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులతో... మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ......

జిల్లా లో ఉన్న 13 వేల స్వయం సహాయక సంఘాలలో 1, లక్ష 35 వేల మంది సభ్యులు ఉన్నారని. ఇందిరమ్మ చీరల పంపిణీ జరగాలన్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయి లో ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరగాలన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక అధికారిని నియమిస్తా మన్నారు ప్రతీ గ్రామం లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను,ప్రతీ గోదాం కి ఇంచార్జి లను పెట్టాలన్నారు. చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ తెలిపారు. ఈ వీసీ లో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య డీపీఎం లు, ఏపీఎం లు, జిల్లా,మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలి





**- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 19 (జనం సాక్షి):** స్థానిక గ్రంథాలయంలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 6వ రోజు ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత నాణేల సేకరణ ఎగ్జిబిషన్ తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మహిళల విజయాలను గుర్తించడం, వారికి సమానత్వం గురించి అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం అనేది ఒక సంప్రదాయం గా వస్తుందని ఇది గ్రంథాలయాలలో మహిళల పాత్ర, ప్రాముఖ్యతను గుర్తించడం కోసం చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను ఉపయోగించుకుని పుస్తక పఠనం చేసి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్‌డిఓ రమాదేవి, సంబంధిత గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, కార్యదర్శి వంశీకృష్ణ, సిబ్బంది జె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గిద్దెరాజు మరణం బీజేపీ పార్టీకి తీరని లోటు

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్



**సంగారెడ్డి, నవంబర్ 19( జనం సాక్షి )**

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గిద్దెరాజు మరణం పార్టీకి తీరని లోటని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ పేర్కొన్నారు.గిద్దెరాజు మృతదేహానికి బీజేపీ జెండా వేసి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.. గిద్దెరాజు గత 30 సంవత్సరాలుగా పార్టీకి ఎనలేని సేవలు చేశారన్నారు. ఇతర పార్టీల వైపు చూడకుండా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చివరివరకు బీజేపీ లోనే పనిచేషారని పేర్కొన్నారు. వారి మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు.

వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని భగవంతుడు కలిగించాలని ప్రార్తించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధక్షులు ప్రతాపరెడ్డి, గుమ్మడిదాల మాజీ మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, రాజిరెడ్డి, యాదగిరి, రాజేందరరెడ్డి, శంషాబాద్ రాజు, జిన్నారం గుమ్మడిదాల బీజేపీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**సదాశివపేట నవంబర్19 (జనం సాక్షి) :**

పెద్దాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రభాకర్ భార్య ఇటీవల మృతి చెందగా, మృతురాలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బుధవారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, పెద్దాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, మండల యువత అధ్యక్షుడు నరేష్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బేగరి సుధాకర్, గ్రామ మాజీ ఎంపీటీసీ రాములు,మాజీ సర్పంచులు రాదేశం పంతులు, అంజయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు సామెల్, నాయకులు పాల్గొన్నారు.

# ఉక్కు మహిళ ఇందిరాగాంధీ




**పేదరిక నిర్మూలన కోసం కృషి చేసిన ఇందిరమ్మ డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాలమూరులో ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణ**

**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 19(జనం సాక్షి):** దేశంలో పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం మధుసూదన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఉక్కు మనిషి ఇందిరాగాంధీ అని అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా తన హయాంలో దేశాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చినట్లు తెలిపారు. రాజభరణాలు రద్దు చేశారని, బ్యాంకులను జాతీయం చేసి ప్రజా సంక్షేమం కోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. సామాన్యులకు బ్యాంకులను అందుబాటులోకి తీసుకొచ్చిన మహానీయురాలు ఇందిరాగాంధీ అని అన్నారు. భూమి హక్కు చట్టాన్ని తీసుకొన్ని పేదలకు భూములు పంచినట్లు గుర్తుచేశారు. పేదల పెన్నిది ఇందిరాగాంధీ అని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, మిథున్ రెడ్డి, నాయకులు చంద్రకుమార్ గౌడ్, వినోద్ కుమార్, ఎన్ పీ. వెంకటేశ్, మన్నె జీవన్ రెడ్డి , ఎం. సురేందర్ రెడ్డి, సీజే బెనహర్, అరవింద్ కుమార్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, రాములుయాదవ్, అజ్మత్ అలీ పాల్గొన్నారు.

**ఘనంగా ఇందిరా గాంధీ 108 వ జయంతి వేడుకలు**

**- టీ పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**




**సంగారెడ్డి టౌన్ నవంబర్ 19 (జనం సాక్షి)**
దేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబం అని అన్నారు. పాజి అనంత కిషన్, ఆంజనేయులు , జార్జ్, సంతోష్, గడ్డం తులసి రామ్, తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు**

**- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో నవంబర్19 జనంసాక్షి**
భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టి, నిరుపేదల అభ్యున్నతికి వెన్నుదన్నుగా నిలిచి, ఉక్కు మహిళగా పేరుగాంచారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం వనపర్తి పట్టణం ఇందిరా పార్క్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గరీబి హటావో అని నినందించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి

**ఘనంగా ఇందిరా గాంధీ జయంతోత్సవాలు**



భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటుబడ్డారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కోహెడలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు**



**కోహెడ నవంబర్ 19:(జనం సాక్షి):** భారత దేశ మాజీ ప్రధాని ఉక్కు మహిళా ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్థా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద ధర్మయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఘనంగా ఇందిరా గాంధీకి నివాళి**



**నారాయణపేట నవంబర్ 19(జనం సాక్షి):**
మాజీ ప్రధానిఇందిర గాంధీ జయంతినీ నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్లో ఘనంగా నిర్వహించారు. నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ .సదా శివారెడ్డి, ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మార్కెట్ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, పట్టణ అధ్యక్షులు సలీం,ఆర్టివో బోర్డ్ డైరెక్టర్ పోషల్ రాజేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల.మధుసూదన్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ బోయ. శరణప్ప, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖురేషి,యూత్ పట్టణ అధ్యక్షులు యూసఫ్ తాజ్, పల్లా అనిల్, ఎరుకలి వెంకటయ్య, సదతుల్లాహ్, సూర్యకాంత్, రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ఇందిరా గాంధీ జయంతోత్సవాలు**

**శివ్వంపేట నవంబర్ 19 జనంసాక్షి:** ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల సర్కిల్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికీ డిసిసి



జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు బండారి గంగాధర్, మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపిటిసి మన్నే నర్సింలు మల్లేష్, రాజిరెడ్డి, దొంతి వెంకట్ రెడ్డి, రవియాదవ్, కొడకంచి శివ, కుమ్మరి నాగరాజు లు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.



**రాజాపూర్ మండల కేంద్రంలో** దివంగత మాజీ ప్రధాని ఉందిరాగాంధీ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, శ్రీనివాస్ నాయక్, యాదయ్య, నరహరి, కృష్ణయ్య, గోవర్ధన్ రెడ్డి, విక్రమ్, శ్రీధర్ రెడ్డి, నసీర్ , సాయి వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.



**మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో**
మఖ్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


**ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి**



**జడ్చర్ల, నవంబర్ 19 (జనంసాక్షి):** దేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ సేవలు మరువలేనివని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కావేరమ్మ పేట సంత బజారులో గల ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కౌన్సిలర్లు చైతన్య చౌహన్, రమేష్, నాయకులు బుక్క వెంకటేశం, మినాజుద్దీన్, వెంకటయ్య, నిత్యానందం, అశోక్ యాదవ్, సర్ఫరాజ్, చెన్నయ్య, ఆసిఫ్, గంగ్య నాయక్, కిషన్ నాయక్, భాస్కర్ రెడ్డి, కృష్ణారావు, సందీప్, శేఖర్, ప్రశాంత్, రఘు, రాంప్రసాద్, జగదీశ్వర చారి, నయీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఇందిరాగాంధీ**

**వెల్దండ నవంబర్ 19 (జనంసాక్షి) :** వెల్దండ లో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఉక్కు మహిళ, భారత మహిళా తొలి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వెల్దండ ప్రధాన కూడలిలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గరీబి హఠావో నినాదంతో పేదరికం నిర్మూలించి, ఎంతోమంది పేదల జీవితాల్లో వెలుగులు నింపిన దార్శనీకురాలు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని ఆయన అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, పుల్లయ్య, ఎర్ర శీను ముదిరాజ్, కిష్టాల్, ముదిగొండ రమేష్,హామీద్, ఆలీ, దాసరి మహేష్, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# మరుగున పడిపోతున్న సంస్కృతి కళలను కాపాడుకోవాలి

- ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి మహబూబ్ సాని

**వీపనగండ్ల, నవంబర్ 20 (జనం సాక్షి )**
వీపనగండ్ల మండల పరిధిలోని గోవల్ దిన్నె గ్రామంలో కళాకారులను గుర్తించి వారితో సభ్యత్వం ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి యం డి మహబూబ్ సాని చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు సమాజ అభివృద్ధిలో భాగమని నేటి సమాజంలో మరుగున పడి పోతున్న జానపదకళలు,చెక్కభజన,యక్షగానం,జడకొప్పుకోలాటం, చిరుతల భజన మొదలగు కళలు మరుగున పడి పోతున్నాయని ఈ కళలు మన సంస్కృతి లో భాగమని అన్నారు. నేటి సమాజంలో ఈ కళలు అంతరించిపోతున్నాయని ఈ కళలు అంతరించి మరుగున పడిపోకుండా జీవం పోసి నేటి సమాజానికి అందించడంలో ప్రజానాట్యమండలి ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి యం డి మహబూబ్ సాని అన్నారు. ప్రజానాట్యమండలి ప్రతి సభ్యుడు తమసొంతపనులు చేసుకుంటు తమకు దొరికిన సమయాన్ని మన కళలను కాపాడుకోవడానికి ఉపయోగపడేల ప్రతి సభ్యుడు పూనుకోవాలని సలహా ఇచ్చారు. కళాకారులతో సభ్యత్వం చేయించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దబ్బు రాముడు, చంద్రయ్య,శేఖర్ రెడ్డి,గణేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చారకొండ,నవంబర్19(జనంసాక్షి)**
చారకొండ మండల పరిధిలోని జూపల్లి, గోకారం,చంద్రయన్ పల్లి గ్రామాలకు సంబంధించిన 8 మందికి ముఖ్యమంత్రి తక్షణ సహాయనిధి పథకం కింద కళ్యాణ లక్ష్మి చెక్కులను కలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జర్నల్ సెక్రెటరీ బాలరాజ్, వెంకటయ్య యాదవ్,సంజీవ యాదవ్,గోరేటిశివ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**ఉర్కొండ నవంబర్ 19, (జనం సాక్షి)**
అనారోగ్యం పాలై మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచి ఆదుకున్నారు చిన్ననాడు చదువుకున్న బాల్యమిత్రులు. వివరాల్లోకి వెళితే గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఇబ్రహీం నెల రోజుల క్రితం అకస్మాత్తుగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న 2000- 01 బ్యాచ్ మిత్రులు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇవ్వాలని నిర్ణయించుకొని అందరూ ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించారు. కుటుంబం భవిష్యత్తు దృష్ట్యా స్థిరమైన ఆర్థిక మద్దతు అవసరమని భావించి, బాల్య మిత్రులందరూ కలిసి 53000 యాభై మూడు వేల రూపాయలు వారి పిల్లల కోసం ఫిక్స్ డిపాజిట్ చేసి సహాయం అందించారు. గ్రామస్తులు,కుటుంబ సభ్యులు స్నేహితులు చేసిన సహాయానికి అభినందించారు.

# సీఎం సహాయం నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**మల్దకల్ నవంబర్ 19 (జనంసాక్షి)**
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారంమల్దకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. మల్దకల్ మండలం పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన అర్హులైన లబ్ధిదారులకు ఇంది రమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గద్దం కృష్ణారెడ్డి,



రమేష్ నాయుడు,సత్యరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి,మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, ప్రతాప్ గౌడ్, నాయకులు తూంకృష్ణ రెడ్డి,రమేష్ రెడ్డి ఆంజనేయులు,నారాయణ, నరేందర్,మధునాయకి, కృష్ణరెడ్డి, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# అంకెనపల్లి రోడ్డు బాగు చేయండి

టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డికి గ్రామస్తుల వినతి

**సదాశివపేట నవంబర్ 19(జనం సాక్షి)**
మండల పరిధి అంకెనపల్లి గ్రామ రహదారి దుస్థితిపై గ్రామ ప్రతినిధులు తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని మంగళవారం కలిసి సమస్యలను వివరించారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామానికి అభివృద్ధి అగి పోయిందని, ముఖ్యంగా రహదారి గుంతల మయంగా మారిపోవడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



గ్రామానికి వెళ్లే రోడ్డు దారుణ స్థితిలో ఉండడం వల్ల గర్భిణీలు, విద్యార్థులు, ఉద్యోగులు రాకపోకల్లో ఇబ్బంది పడుతున్నారని, స్కూల్ బస్సులు కూడా గ్రామంలోకి రావడానికి వెనుకంజ వేస్తున్నాయని తెలిపారు. రహదారి పరిస్థితి కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, గ్రామం మొత్తం భయాందోళనలో ఉందని పేర్కొన్నారు.అంకెనపల్లి పంచాయతీ పరిధిలో ఎంఆర్ఎఫ్, పెబ్స్ పెన్నర్, వంటి పెద్ద పరిశ్రమలు ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం గ్రామాన్ని పెద్దగా చేపట్టలేదని, స్థానిక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు నిర్మల జగ్గారెడ్డికి తెలిపారు. గ్రామ రహదారిని వెడల్పు చేసి కొత్త రోడ్డు వేసేలా ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని, సమస్యను ప్రాధాన్యతతో పరిశీలించాలని చైర్మన్‌ను గ్రామ ప్రతినిధులు కోరారు. దీనిపై టీజీఐఐసి చైర్మన్ నిర్మలారెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో రోడ్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు దావీదు, యువజన కాంగ్రెస్ నాయకుడు అవినాష్, ప్రవీణ్, మల్లేశం, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## నేడు ముక్కంటికి 33333 దీపార్చన

**మక్తల్ , నవంబర్ 19 (జనంసాక్షి )**
ఈనెల 20న అమావాస్య సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలసిన శ్రీ ఉమామహేశ్వరాలయం లో కార్తీకదీపోత్సవం కార్యక్రమంలో భాగంగా ముక్కంటికి 33,333 దీపార్చన కార్యక్రమం జరగనుంది. కార్తిక దీపోత్సవం వేడుకల కోసం ఆలయ కమిటీ సభ్యులు ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వంగ సుందరంగా ముస్తాబు చేశారు. గత 30 రోజులుగా దేవాలయంలో ప్రతినిత్యం సాయంత్రం వేళ కార్తీకదీపోత్సవం లో భాగంగా దీపోత్సవ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. కార్తిక మాసం ముగింపు సందర్భంగా అమావాస్య రోజున ముక్కంటికి 33,333 దీపార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరగనుంది. కార్తిక దీపోత్సవం కోసం పట్టణ ప్రజలే కాకుండా పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. కార్తీక అమావాస్య రోజున శివ కేశవుడికి దీపారాధన చేయడం వల్ల జీవితంలో అంతా మంచే జరుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం.దీంతో కార్తీక మాసం రోజున అమావాస్య రోజున శివాలయాలన్ని దీపోత్సవ వేడుకలతో కాంతులీనునున్నాయి. అందులో భాగంగా శ్రీ ఉమామహేశ్వరాలయం నందు గత కొన్ని సంవత్సరాలుగా ముక్కంటికి 33,333 దీపార్చన పేరుతో లక్ష దీపోత్సవం వేడుకలు జరుగుతున్నాయి. 20న సాయంత్రం 6 గంటలకు జరగనున్న కార్తీక దీపోత్సవ వేడుకలకు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులతో పాటు జాతీయ సాధు పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు అంతర్జాతీయ యోగా ధ్యాన వ్యక్తిత్వ వికాస శిక్షణ నిపుణులు ఆధ్యాత్మిక ధార్మిక ప్రచారకులు మహర్షి సాధు మహారాజ్ రఘోత్తమాచార్య ముఖ్య వక్తగా పాల్గొని ధార్మిక ప్రవచనం చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బి. ఆంజనేయులు సూర్య, చిన్న కృష్ణయ్య ,సివి. ఆంజనేయులు, బి. శ్రీనివాసులు, పోలేపల్లి అనంత కుమార్ తెలిపారు.

# గట్టులో బాలల హక్కుల వారోత్సవాలు



**గట్టు, నవంబర్ 19 (జనం సాక్షి)**
గట్టు మండల కేంద్రంలో బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా బుధవారం రోజు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ వరకు అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిధిగా ఎస్ఐ మల్లేష్, బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.
ఈ ర్యాలీలో పిల్లల హక్కులు, రక్షణ, విద్య, పోషణ, వారి భవిష్యత్ అభివృద్ధికి సంబంధించిన నినాదాలు ఇవ్వడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్ఐ మల్లేష్ మరియు బాలల సంరక్షణ కౌన్సెలర్ సురేష్ పిల్లలపై జరిగే హింస, దోపిడీ, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి అంశాలపై సమాజం బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. ప్రతి పిల్లవాడు భద్రతగా, విద్యతో, ఆరోగ్యంతో, ఆనందంగా ఎదగడానికి కుటుంబాలు, పాఠశాలలు, సమాజం కలిసి పని చేయాలని కోరారు.ర్యాలీ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, బాలల హక్కుల ప్రాధాన్యాన్ని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నల్లా రెడ్డి, ఇంచార్జ్ హెడ్ మాస్టర్ నరసింహ గౌడ్, ఐసీపీఎస్ సిబ్బంది ప్రకాష్, చైల్డ్ లైన్ శివలీల, నవీన్, దస్తగిరి, పాఠశాల సఖి సిబ్బంది విమల, పోలీస్ కానిస్టేబుల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్యమే సమాజ చైతన్యం

## కుటుంబ వికాసమే దేశ వికాసానికి తొలిమెట్టు





**మక్తల్, నవంబర్ 19 (జనంసాక్షి)**
మహిళా చైతన్యమే సమాజ చైతన్యమని సప్త శక్తి సంగం ప్రముఖ్ శాంతాబాయి అన్నారు. మక్తల్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల సప్తశక్తి సంగం ఆధ్వర్యంలో పాఠశాల కేంద్రంగా మాతృ సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భరతమాత, సరస్వతీ దేవి, ఝాన్సీ లక్ష్మీ బాయి పూజతో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో సప్త శక్తి సంగం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మహిళల యొక్క సప్త శక్తులను జాగృతం చేసి సమాజ వికాసంలో మహిళలను భాగస్వామ్యం చేయడమే ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమాన్నీ వీర నారీ ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి సందర్భంగా నిర్వహించుకోవడం మనకెంతో ప్రత్యేకమని అన్నారు. మనం ఎంత అభివృద్ధి చెందినా కూడా కుటుంబాన్ని సక్రమ మార్గంలో నడిపించే బాధ్యత తల్లి పైనే ఉంటుంది. పర్యావరణాన్ని కాపాడితేనే మన జీవనం సుభిక్షంగా ఉంటుంది. పురుషులు-స్త్రీల మధ్య సమానత్వం సామాజికంగా అవసరమైనా, వారి సహజ, శారీరక భిన్నతలను దృష్టిలో ఉంచుకొని స్త్రీల విద్యా క్షేత్రం వేరుగా ఉండటం అవసరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుష్పలత, నాగలక్ష్మీ, మనసాని దేవి పాల్గొన్నారు.

# వయో వృద్ధులశేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు తోడ్పాటు అందిద్దాం

**- ఆర్డీవో రాంచందర్**



**నారాయణపేట నవంబర్ 19(జనం సాక్షి):**
వయోవృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు మనందరం వారికి తోడ్పాటు అందివ్వా లని నారాయణ పేట ఆర్డీఓ రామచంద్రనాయక్ కోరారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బుధవారం మహిళా, శిశు,దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వయోవృద్ధుల వేడుకలు - 2025 కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతీ ఇంట్లో ఉన్న వయోవృద్ధుడు ఒక జ్ఞాన భాండాగారమని పేర్కొన్నారు. ముసలోళ్ళు అయిపోయారు వాళ్ళేకేం తెలుసులే అనే ధోరణి అందరిలో ఉంటుందని, ఈ అభిప్రాయాన్ని తాను ఏకీభవిస్తానని అన్నారు. కానీ వారి అనుభవం నేర్పిన పాఠాల ముందు మనం దేనికి సరి తూగం అన్నారు. ఏ తల్లిదండ్రి అయినా తమ పిల్లలు తమ వృద్ధాప్యంలో తమకు ఏదో చేస్తారని ఆశించరని, తమ కొడుకులు గొప్పగా ఉండాలని, కీర్తి ప్రతిష్టలతో జీవించాలని కోరుకుంటారని తెలిపారు. వయోవృద్ధులకు కూడా కొన్ని హక్కులు ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆర్డీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, డిపిఆర్ఓ ఎం. ఏ. రషీద్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా. మల్లికార్జున్, డీ డబ్ల్యు ఓ ఉద్యోగులు సాయి, డిసిపివో కరిష్మా, చైల్డ్ లైన్ సమన్వయకర్త నర్సింలు, భారతి, సఖి కేంద్రం, వృద్ధాశ్రమం సిబ్బంది, అంగన్ వాడీ సూపర్ వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

# ఘనంగా బిసి నేత రాచాల జన్మదిన వేడుకలు

**- భారీగా హాజరైన అభిమానులు - విజయవంతమైన రక్తదాన శిబిరం**



**వనపర్తి నవంబర్19 జనంసాక్షి**
బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. బుదవారం రాచాల జన్మదినాన్ని పురస్కరించుకుని పెబ్బేరు పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో నిస్వార్థ ఆర్గనైజేషన్ మరియు రాచాల యుగంధర్ బీసీ పొలిటికల్ జెఎసి సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.రక్తదాన శిబిరంలో రాచాల అభిమానులు యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని 114 యూనిట్లు రక్తదానం చేశారు.జిల్లా వ్యాప్తంగా యువత మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాచాల యుగందర్ గౌడ్ గారికి శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు ఈ.సందర్భంగా అభిమానులను ఉద్దేశించి రాచాల మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఎసి సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని, భావితరాల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తానన్నారు.పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా రాకెట్ స్పీడుతో వాలిపోతానని, సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేయడమే తన లక్ష్యమన్నారు. అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడ నిలబడి పోరాటం చేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషిచేస్తున్నామన్నారు. ప్రజల మద్దతుతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని ఏదో ఒక నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు మరింత సేవ చేస్తామని స్పష్టం చేశారు.స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి తనను ఆశీర్వదించిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నిస్వార్థ ఆర్గనైజేషన్ సిబ్బందిని నిర్వాహకులు



సన్మానించారు. అంతకుముందు ఆయన స్వగ్రామం వడ్డెవాట గ్రామంలో తల్లి నాగేంద్రమ్మ ఆశీర్వాదం తీసుకుని అనంతరం బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు, నిస్వార్థ ఆర్గనైజేషన్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రమాదకరంగా పశువుల కట్టివేత

**మక్తల్, నవంబర్ 19 (జనంసాక్షి)**
మండల పరిధిలోని ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులను ఆనుకొని ఉన్న చెట్లకు పశువుల కాపరులు తాడుతో పశువులను కట్టి వేయడం వల్ల ఆ పశువులు రహదారిపై వచ్చి ప్రమాదకరంగా నిలుస్తున్నాయి. పశువుల కాపరులు పశువులను కట్టివేసి ఎక్కడికో వెళ్తారని,రహదారులపై వివిధ రకాల వాహనాలు నిరంతరం తిరుగుతుంటాయని ప్రమాదాలు ఎవరికీ ఏ రూపంలో స%శీ%భవిస్తాయో తెలియని పరిస్థితి దాపురించింది. ఇటీవల నర్వ మండలంలో ఉందే కోడ్ గ్రామానికి చెందిన వాటర్ మెన్ నర్సింలు బైకు పై వస్తుండగా రహదారికి ఆనుకొని ఉన్న చెట్టుకు పశువును కట్టి వేయడం వల్ల ఆ పశువు రహదారిపై వచ్చి చేరడంతో పశువును తప్పించే క్రమంలో ఢీకొని అదుపుతప్పి కిందపడి తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డాడు. తిరిగి ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా సంబంధిత శాఖ అధికారులు రహ దారుల వెంబడి నిరంతరం గస్తీ నిర్వహిస్తూ అలా పశువులను కట్టివేసిన వారికి కాస్త జరిమానా విధించి తిరిగి అలాంటి తప్పు చేయకుండా పశువులను కట్టేసే వారికి వివరించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు మరమ్మతులు చేసుకుంటున్న గ్రామస్తులు

**- రోడ్డుకి ఇరువైపులా చెట్లు తొలగిస్తున్న చైతన్య యువజన సంఘం సభ్యులు**
**- పట్టించుకోని అధికారులు, ప్రభుత్వాలు**



**రేవల్లి, నవంబరు 19 (జనంసాక్షి)**
రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామానికి, రేవల్లి నుండి తూడుకుర్తి నుండి రావడానికి ఇబ్బందికరంగా రోడ్డుకి ఇరువైపులా చెట్లు పొదలు పొదులుగా మారి ప్రజలకు, వాహనాదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యలు గుర్తించిన తల్పునూర్ గ్రామంలోని చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపుల గల చెట్లను తొలగించారు. గ్రామానికి రోడ్డు దాదాపు 15 సంవత్సరాలు కావస్తున్న రోడ్డు వేసిన దాఖలాలు లేవు. సమస్య గురించి ఎన్నో సంవత్సరాలుగా అడుగుతున్న అధికారులు గానీ, ప్రభుత్వము గాని రోడ్డు నిర్మాణం చేయకపోగా కనీసం ఇరువైపులా గల చెట్లను కూడా తొలగించి, కనీస మరమ్మతులు కూడా చేసే ప్రయత్నం చేయడం లేదు. దీంతో విసిగిపోయిన గ్రామస్తులు చైతన్య యువజన సంఘం సహకారంతో మా రోడ్డును మేమే బాగు చేసుకుంటున్నామని సంఘ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. రెండు మూడు రోజులలో రోడ్డుపై గల గుంతలలో మట్టిని నింపి వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని చైతన్య యువజన సంఘం సభ్యులు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ ఎమ్మార్వో

**కొండాపూర్ నవంబర్ 19 జనం సాక్షి:** మండల పరిధిలోని హరిదాస్ పూర్ గ్రామంలో మండల తహసిల్దార్ అంగన్వాడి సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డు పరిశీలించారు. అనంతరం వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి తూకం, తేమశాతం, పరిశీలించి పారదర్శకంగా కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. తనిఖీలో భాగంగా గ్రామంలోని ప్రైమరీ స్కూల్ పాఠశాలను తాహసిల్దార్ పరిశీలించి పాఠశాల ఆవరణ తరగతి గదులను పరిశు భ్రతను గమనించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న విద్య సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.





# అండర్ 14 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు సిద్దార్థ్ ఎంపిక

## రాణించేలా ప్రోత్సహిస్తాం : ఎంఈఓ మురళీధర్ రెడ్డి

**మాగనూర్ నవంబర్ 19 (జనం సాక్షి)**

అండర్ 14 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు మాగనూర్ జెడ్పీ ఎచ్ ఎస్ పాఠశాల విద్యార్థి సిద్దార్థ్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ మురళీధర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 14, 15 తేదీలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అండర్ 14 క్రికెట్ ఎంపికలను మక్తల్ లో నిర్వహించారని ఈ పోటీల్లో సిద్దార్థ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపిక అయ్యాడని అన్నారు. ఈ విద్యార్థి డిసెంబర్ లో భద్రాచలంలో జరిగే అండర్ 14 క్రికెట్ పోటీలకు మన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి ప్రతినిత్యం వహించను న్నాడనని దీనికి జడ్.పి.హె చ్.ఎస్ ఎంఈఓ శ్రీ మురళీధర్ రెడ్డి అభినందిస్తూ సిద్దార్థ్‌ను మరింత ప్రోత్సహించేందుకు క్రికెట్ కిట్టు అందజేసి క్రీడల్లో రాణించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థితల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్తమ కోర్టు డ్యూటీ అధికారిగా బస్వరాజ్

- ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం




**సంగారెడ్డి, నవంబర్ 19( జనం సాక్షి)**

కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్. బస్వరాజ్‌కు ఉత్తమ కోర్టు డ్యూటీ అధికారిగా ఎంపిక చేసి సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

# పత్తి కొనుగోలుకు విధించిన ఆంక్షలు వెనక్కి తీసుకోవాలి

- పత్తి మార్కెట్ ను సందర్శించిన సిపిఎం జిల్లా బృందం

**జడ్చర్ల, నవంబర్ 19 (జనంసాక్షి):**

రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోలులో సిసిఐ విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రాములు డిమాండ్ చేశారు. బుధవారం జడ్చర్ల మండలం కేంద్రంలో పత్తి మార్కెట్ యార్డును జిల్లా సిపిఎం బృందం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాములు మాట్లాడుతూ పత్తి కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బందులకు గురి చేస్తుందని, ఆన్లైన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మార్కెట్ కార్యదర్శి అశ్వ అహ్మద్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కురుమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు జగన్, లక్ష్మయ్య, నర్సింలు, మోహన్, తెలుగు సత్తయ్య, యాదయ్య, భగవంతు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 19:** దివంగత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ చేర్యాల అధ్యక్షులు మంజే మల్లేశం అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మండలంలోని నాగపూరి గ్రామంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంచి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము రవి, మంజే మల్లేశం మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ ప్రధానిగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. నల్ల పోచమ్మ ఆలయ చైర్మన్ గూడెపు మహేష్,దానంపల్లి గ్రామ మాజీ సర్పంచ్



మాదాసు మల్లేశం,కొల్పుల యాదగిరి, చిరుమల్ల శ్రీనివాస్, జీడాల సురేష్, బుచెల్లి నర్సింహులు, దేవనబోయిన కరుణాకర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 19 :** చేర్యాల పట్టణంలోని రేణుకా గార్డెన్స్‌లో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోయే మూడు నెలల్లో ప్రతి ఆదివారం ఒక లక్ష మందికి పైగా కొమురవెల్లి దర్శనానికి వస్తారని గుర్తు చేస్తూ, పిహెసి స్టెంటెన్ చేయాలని జిల్లా కలెక్టర్, డి ఎం హెచ్ ఓ, మంత్రి కోరడం జరిగింది అని, జనగామను ఆరోగ్య జనగామగా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం అని గత రెండు సంవత్సరాలుగా తన స్వంత నీలిమ హాస్పిటల్‌లో నియోజకవర్గ ప్రజలకు సొంత ఖర్చులతో ఉచిత వైద్యం అందిస్తున్నట్లు, రాబోయే మూడు సంవత్సరాల పాటు ఇదే విధంగా కొనసాగిస్తానని చెప్పారు. నీలిమ హాస్పిటల్‌లో లేని ప్రత్యేక వైద్య సేవల కోసం నిమ్స్,ఇతర నిపుణులతో సమన్వయం చేసి, మంచి చికిత్స అందించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అవసరమున్న వారికి ఎల్ వో సీ జారీ చేస్తామని, అలాగే డబ్బు ఖర్చు చేసి చికిత్స పొందినవారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు త్వరగా అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# కస్తూర్బా పాఠశాలను విద్యార్థుల ప్రొటెక్షన్ కమిటీ సభ్యుల సమావేశానికి తాసిల్దార్ ఎంపీడీవో

**శ్రీరంగాపూర్ నవంబర్ 19 జనం సాక్షి**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాలను మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో మండల స్థాయి విద్యార్థుల ప్రొటెక్షన్ కమిటీ సభ్యుల సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ రాజు మరియు ఎంపీడీవో ఆదినారాయణ, ఎస్సై హిమబిందు హాజర య్యారు. విద్యార్థుల యొక్క పిల్లల ప్రొడక్షన్ కమిటీ సభ్యులు విద్యార్థులపై లైంగికంగా వేధింపులు,అదేవిధంగా సైబర్ నేరాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, అనంతరం కస్తూరిబా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం సరైన పద్ధతిలో సక్రమంగా మధ్యాహ్న భోజనాన్ని రుచికరమైన ఆహారాన్ని అందించాలని తాసిల్దార్ రాజు ప్రిన్సిపాల్‌కి, హాస్టల్ వార్డెన్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిందు, తాసిల్దార్ రాజు, ఎంపీడీవో ఆదినారాయణ ప్రిన్సిపల్ శ్రీవాణి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్సై బిందు, తాసిల్దార్ రాజు, ఎంపీడీవో ఆదినారాయణ ప్రిన్సిపల్ శ్రీవాణి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో నవంబర్19 జనంసాక్షి**

వనపర్తి మున్సిపాలిటీని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ అవసరమని, దాని రూపకల్పన కోసం సంబంధిత శాఖల అధికారులు, స్టేట్ హోల్డర్లు అవసరమైన వివరాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో డీటీసీపీ అదనపు సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి సంబంధిత శాఖల అధికారులకు, పట్టణంలోని లైసెన్సుడు టౌన్ ప్లానర్లకు వనపర్తి మాస్టర్ ప్లాన్ రూపకల్పన అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మొదటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ అవసరమని అన్నారు. అమృత్ 2.0 పథకం కింద వనపర్తి మున్సిపాలిటీ లో జీఐఎస్( భౌగోళిక సమాచార వ్యవస్థ) ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్ధవంతంగా చేపట్టాలని




ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు అవసరమైన సమాచారం వివిధ శాఖలు 15 రోజుల్లో అందించాలన్నారు. పట్టణ ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకుని, రాబోయే 20 ఏళ్ళ వరకు భవిష్యత్తు అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్ అభివృద్ధికి భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, వివిధ రంగాల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసరమైన ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, ఇతర సదుపాయాలు ప్రణాళికాబద్ధంగా అందించాలన్నారు.డిటిసిపి అదనపు సంచాలకులు మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కింద 50 వేల నుంచి 90 వేల జనాభా కలిగి ఉన్న వనపర్తి మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ అమలు కోసం గత ఏడాది నవంబర్లో డ్రోన్ ఫ్లై తో పాటు, సోషియో ఎకనామిక్ సర్వే చేపట్టడం జరిగిందని చెప్పారు. మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వారి అవసరాలకు బట్టి మాస్టర్ ప్లాన్ అమలు చేయడం ముఖ్యమని తెలిపారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పన కోసం సంబంధిత శాఖల అధికారులు 15 రోజుల్లోగా వనపర్తి మున్సిపల్ కమిషనర్ కు నిర్దేశించిన ఫార్మాట్ లో సమాచారాన్ని అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో పాటు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, లైసెన్సు టౌన్ ప్లానర్లు పాల్గొన్నారు.

# పాడి క్లీనర్ల వినియోగంతో నాణ్యమైన ధాన్యం



కొడిపల్లి నవంబర్ 19 (జనంసాక్షి)
కొడిపల్లి మండలం రాయిలాపూర్ గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా, నష్టాలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధానంపై సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో వరి సేకరణ ప్రక్రియ కీలక భూమిక పోషిస్తోంది అని వివరించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతున్నాయన్నారు. గత సంవత్సరం ఇదే నెలలో 16,060 మంది రైతుల నుంచి 90.728 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 56.12 కోట్ల చెల్లించగా...ప్రస్తుత సీజన్ కి... ఇప్పటివరకు 37,117 మంది రైతుల నుండి 1.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ 186.40 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. గతంలో కంటే మెరుగ్గా ధాన్యం కొనుగోలు జరుగుతుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు తెచ్చిన వడ్లను ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసి తూకం వేయడం జరుగుతోందని, ఈ విధానం వల్ల ధాన్యంలో ఉన్న ధూళి, ఇతర అశుద్ధ పదార్థాలు తొలగిపోయి రైతులకు తూకం నష్టాలు గణనీయంగా తగ్గుతున్నాయని కలెక్టర్ తెలిపారు.
ఇప్పటి వరకు 37,117 మంది రైతుల నుండి మొత్తం1.40 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సేకరించిన ధాన్యాన్ని లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపినట్లు ధాన్య రుసుములు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేయడం వల్ల రైతులకు ప్రతీ క్వింటాలు పై 1 కిలో 500 గ్రాముల వరకు ఆదా అవుతుందని అన్నారు.
ఈ సందర్భంగా ఈ విధానం అత్యంత ప్రయోజనకరమని పేర్కొని, ప్రతి రైతు తప్పనిసరిగా (ప్యాడి క్లీనర్ వినియోగం) చేయాలని సూచించారు.పాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసేందుకు రైతులు మరింత ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రమైన ధాన్యం అందుబాటు వంటి ప్రయోజనాలు లభిస్తున్నాయన్నారు. తాసిల్దార్ కృష్ణ తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల మహాసభను విజయవంతం చేయండి

- మత్స్యకారుల మండల అధ్యక్షుడు మిద్దె శ్రీను

వీపనగండ్ల, నవంబర్ 19 (జనం సాక్షి)



ఈనెల 21వ తేదీన ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవ సందర్భంగా కొల్లాపూర్ నియోజక వర్గంలో నిర్వహించే రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని మత్స్య కార్మికుల మండల అధ్యక్షుడు మిద్దె శ్రీను అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్య కార్మికుల మహాసభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఈటల రాజేందర్,వాకిటి శ్రీహరి, నీల మధు హాజరవుతున్నారని తెలిపారు.కొల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి మత్స్య కార్మికులు తమ బాధ్యతగా ఈ మహాసభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# క్షతగాత్రులను పరామర్శించి భరోసా కల్పించిన నాగపురి



చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 19 : చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులు గ్యాస్ సిలిండర్ పేలి సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ బుధవారం చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఓఎస్డీకి నాగపురి కిరణ్ గౌడ్ సమాచారం ఇవ్వగా వెంటనే ఆసుపత్రి ఆర్ఎంవో, సూపరింటెండెంట్ తో మాట్లాడి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 10,000 వేల ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, కురుమ సంఘం జిల్లా నాయకులు అందె అశోక్, చెవిటి అర్జున్, శిగుల్ల కొమురయ్య, సూర రాజు, కంతుల నర్సయ్య,చెవిటి రాజు, చెవిటి నరేష్, శెట్టె ఎల్లయ్య, శెట్టె హరీష్, చెవిటి నవీన్, బోడపట్ల రవి, జక్కు కిష్టయ్య పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయ చిన్నహోలు రంగవల్లికలు



నారాయణపేట నవంబర్ 19 (జనం సాక్షి):
సంస్కృతి సాంప్రదాయలకు చిన్నాహోలు రంగవల్లికలని చిన్నారుల్లో దాగి ఉన్నా కళలను వెలికి తీసేందుకు బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోజిల్లా గ్రంథాలయం ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహిం స్తుందని లైబ్రేరియన్ శిల్ప అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను పురస్కరించుకొని జిల్లా గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో ఆవర్ణలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో 170 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రామ్మోహన్ రఘు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి స్టేట్ చీఫ్ ను కలిసిన జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి బాధ్యులు



మానవపాడు నవంబర్ 19 (జనం సాక్షి)
తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావుని వడ్డేపల్లి మండలానికి చెందిన బిజెపి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ బాధ్యులు వేణుగోపాల్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు హైదరాబాదులో రాష్ట్ర కార్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ మీడియా ఇంచార్జీల సమావేశ కార్యక్రమంలో వారు కలిశారు.ఈ సందర్భంగా బీజేపీ చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను సోషల్ మీడియాలో ప్రజలకు చేరువ చేయాలని అలాగే పార్టీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎండగట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు తెలిపినట్లు ఆయన అన్నారు.

# భూభారతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలి





- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ, నవంబర్ 19 (జనం సాక్షి)
భూభారతి క్రింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, తక్షణ పరిష్కారం పొందే విధంగా జిల్లా కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు.బుధవారం అలంపూర్ మండలం లోని ఉట్కూర్ గ్రామంలోని 151 సర్వే భూభారతి కింద పట్టు పాస్ బుక్ లేని సమస్యతో దరఖాస్తు చేసిన స్థానికులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పూర్తి వివరాలను సమగ్రంగా కలెక్టర్ కి తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం,పాస్ బుక్ లేని అభ్యర్థుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తు పూర్వ రికార్డ్స్,సర్వే డాక్యుమెంట్లు,ఫీల్డ్ సర్వే ఆధారంగా తేల్చి, పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూభారతి కింద ఈ ప్రక్రియల్లో న్యాయపరమైన విధానం, పారదర్శకత, సమగ్రత కలిగి ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల,రెవిన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తోట యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు

వీపనగండ్ల, నవంబర్ 19 (జనం సాక్షి)



వీపనగండ్ల రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నేడు మామిడిలో పూతకు ముందు, పూత దశలో, పిందె దశలో మామిడిలో వివిధ దశల్లో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై మదనపురం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కార్యక్రమం ఉంటుందని మండల వ్యవసాయ అధికారి దాకేశ్వర్ గౌడ్ అన్నారు. మామిడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం తీసుకుని మామిడి తోటల పెంపకం పైన అవగాహన తెలుసుకోవాలని అన్నారు.




## ఆర్గనైజర్ల మోసాలు ఆగేనా..?

**- ప్రధాన ఆర్గనైజర్లు వీరన్న గౌడ్, ప్రభాకర్ రెడ్డి, జయవర్ధన్ రెడ్డిపై న్యాయ సిద్ధం**
**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 19 (జనం సాక్షి)**
విత్తనపత్తిని పండించిన రైతులకు పేమెంట్ ఇవ్వకుండా ఆర్గనైజర్లు మరో కొత్త డ్రామాకు తెరలేపారని,పండించిన పంటకు పేమెంట్ ఇవ్వకుండా రైతులను మోసానికి గురిచేయడం సరికాదని ఆర్గనైజర్ల మూర?త్వపు తీరును మార్చుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోని బాధిత విత్తనపత్తి రైతులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.

## బిసి ఉపకారవేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్**

**సంగారెడ్డి, నవంబర్ 19 (జనం సాక్షి)**
బిసి ఉపకారవేతనాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఆకారపు జగదీష్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలోని జేడ్పీహేచ్ఎస్, ఏయిడేడ్, మున్సిపల్ పాఠశాలల్లో 9,10వ తగతులు చదువుచున్న బీసి, ఈబిసి విద్యార్దులు ఇందుకు అర్హూలని, 2025-26 విద్యాసంవత్సరానికి ప్రతి విద్యార్ధికి రూ. 4 వేల చోప్పున ప్రీ మేట్రిక్ స్కాలర్ షిప్ మంజూరు చేయబడుతుందని ఆయన తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతం వారు రూ. 1.50 లక్షలు, రూ. 2 లక్షలలోపు ఆదాయం ఉండాల న్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్దులు https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్‌లో ఆదార్ కార్డు, కుల, ఆదాయం పాస్ పోర్ట్ సైజ్ పోటీ, బ్యాంకు పాస్ బుక్ కాపీ, స్టడీ సర్టిఫికేట్ జతచేసి ఆన్ ద్వారా దరఖాస్తు చేయాలన్నారు. దరఖాస్తు చేసిన హార్డ్ కాపీలు, ధృవీకరణ పత్రాలను జతపరచి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయములో అందజేయాలని ఆయన సూచించినారు.ఈనెలకారు లోపు అందజేయాలన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం వేగవంతం చేయాలి

**- ఎంపీడీవో శ్రీనివాసులు**

**అమరచింత జనం సాక్షి నవంబర్ 19**
మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేసుకోవాలని మండల ఎంపీడీవో శ్రీనివాసులు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. మిగతా మంజూరైన లబ్ధిదారుల త్వరగా పూర్తి చేర్చుకోవాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలో నీ అంగన్వాడి సెంటర్ను సందర్శించి సెంటర్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- కొల్చారం ఎస్ఐ అహ్మద్ మొయినుద్దీన్**

**మెదక్, నవంబర్ 19 (జనం సాక్షి):** మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహియోద్దీన్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం షీ టీం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, బాలికల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. బాల్య వివాహాలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నవీన్ కుమార్, స్టూడెంట్ కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## సిలిండర్ పేలి గాయపడిన బాధితులకు 'అందె' పరామర్శ

**మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన**

**చేర్యాల నవంబర్ 19, (జనంసాక్షి) :** చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన శెట్టె భాస్కర్, శెట్టే అయ్యల్లం, కావ్య, ప్రణవి, హర్షిని, కృత్తిక గ్యాస్ సిలిండర్ పేలి తీవ్ర గాయలై సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ బుధవారం చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ప్వరామర్శించి ధైర్యం చెప్పారు. ఆసుపత్రిలోని వైద్య అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరారు. వారి వెంట సీపీఐ నాయకులు ఉన్నారు.





## ఎర్రవల్లి-గోకారం రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించాలి

**- ముంపునకు గురికాకుండా కాపాడాలని బాధితులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతి**

**చారకొండ,నవంబర్19(జనంసాక్షి) :** డిండి లిఫ్ట్ ఇరిగేషన్(డిఎల్ఐ-82)ద్వారా నల్లగొండ జిల్లా కు సాగునీరు అందించే ప్రక్రియలో భాగంగా చారకొండ మండలం గోకారం గ్రామం వద్ద నిర్మిస్తున్న"ఎర్రవల్లి-గోకారం"రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించాలని బుధవారం కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి ఎర్రవల్లి-గోకారం భూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ ఎర్రవల్లి-గోకారం రిజర్వాయర్ వలన ఎర్రవల్లి,ఎర్రవల్లి తండా గ్రామాలతోపాటు, భూములు కోల్పోతున్నామని అన్నారు. 2016-17 లో ఇంజనీర్లు చేసిన సర్వే ఆధారంగా ఎక్కువ శాతం ముంపుకు గురి అవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ఎర్రవల్లి,ఎర్రవల్లి తండా గ్రామాలు ముంపుకు గురికాకుండా ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇంజనీర్లతో రీ సర్వే చేయించి ముంపుకు గురి కాకుండా తగు న్యాయం చేయాలని ఎమ్మెల్యేని వేడుకున్నారు. వినతిపత్రం అందించిన వారిలో ఎర్రవల్లి- గోకారం భూ నిర్వాసితుల కమిటీ అధ్యక్షులు నేనావత్ నాగయ్య,ఉపాధ్యక్షులు ఏకుల ప్రకాష్, పబ్బు పెద్దయ్య,మూనావత్ గోపి,నిర్వాసితులు సూగూరి శ్రీనివాస్,అల్వాల పర్వతాలు,జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ - ఆటో .. ఢీ

**పాపన్నపేట, నవంబర్ 19 (జనంసాక్షి) :**
వాహన ప్రమాద ఘటనలో ఒకరు మృతి చెందిన విషాద సంఘటన మండల పరిధి లోని నాగ్సాన్ పల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. పోడ్చన్ పల్లి గ్రామానికి చెందిన పచ్చ దేవరాజ్ (17) వృత్తి రీత్యా విద్యార్థి .. కాగా గ్రామానికి చెందిన మరికొందరితో కలిసి అపుడపుడు క్యాటరింగ్ బాయ్ పనికి వెళ్తున్నాడు. మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన కొందరితో కలిసి ఆటోలో ఏడుపాయలకు వెళ్లాడు. అక్కడ క్యాటరింగ్ పని ముగించుకొని తిరిగి ఇంటికి ఆటోలో వస్తుండగా నాగ్సాన్ పల్లి గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఆటోను ఢీ కొట్టింది. దీంతో ఆటో బోల్తా పడగా ఆటోలో ఉన్న దేవరాజ్ తో పాటు ఆటోలో ఉన్న మరికొందరికి గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం వారిని అంబులెన్సులో మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి కీ తరలించారు. దేవరాజ్ పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా అర్ధరాత్రి మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి తండ్రి పచ్చ పాపయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# అలంపూర్ దేవాలయాల ప్రపంచ వారసత్వ సంరక్షణ చరిత్రలో నిలిచిన అద్భుత కీర్తి

**- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**




**గద్వాల నడిగడ్డ,నవంబర్ 19 (జనం సాక్షి)**
అలంపూర్ దేవాలయాల వంటి మన సంస్కృతి-శిల్ప వైభవాన్ని ప్రతిబింబించే ఈ అమూల్య ఆలయ వారసత్వాన్ని కాపాడి భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. బుధవారం ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ వారోత్సవాలు సందర్భంగా అలంపూర్ లోని కుడవల్లి సంగమేశ్వర దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ వారం కార్యక్రమం మానవ నాగరికతకు మూలాధారమైన విలువలను సంరక్షించే సమిష్టి బాధ్యతకు ప్రతీక అని తెలిపారు. నవంబర్ 19 నుండి 25 వరకు జరిగే ఈ వారోత్సవాల ప్రధాన లక్ష్యం ప్రజల్లో చారిత్రక అవగాహన పెంపొందించడం,వారసత్వ స్థలాలను తెలుసుకునే అవకాశం కల్పించడం అని వివరించారు. అలంపూర్ ప్రాంతం నవబ్రహ్మ ఆలయాలు, పాపనాశి దేవాలయ సముదాయం, జోగులాంబ శక్తి పీఠం, సంగమేశ్వర ఆలయంతో అపూర్వమైన ఆధ్యాత్మిక, చారిత్రక,శిల్పకళా వైభవాన్ని కలిగిన పుణ్యక్షేత్రంగా నిలిచిందని తెలిపారు. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్‌ను విజయవంతంగా నిర్వహించిన అధికారులను జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ ఎన్. నిహిల్ దాస్,డిప్యూటీ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ హెచ్.ఆర్. దేశాయి ,అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ రోహిణి పాండే,డిప్యూటీ సూపరింటెండెంట్ ఆర్కియాలజికల్ ఇంజినీర్ కృష్ణ చైతన్య,అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్కియాలజికల్ ఇంజినీర్ పి. కిషోర్ కుమార్ రెడ్డి ,అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్ సాయి కృష్ణ, కన్జర్వేషన్ అసిస్టెంట్, అలంపూర్ దేవాలయాలు యు. వెంకటయ్య,తహసీల్దార్ మంజుల, మాంటిస్సోరి విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాల హాస్టల్ భవనాన్ని ప్రారంభించి వినియోగంలోకి తేవాలి

### టీం సభ్యులతో కలిసి యువ నాయకుడు చక్రపాణి తనిఖీ



**రేగోడ్, నవంబర్19 (జనంసాక్షి) :** రేగోడ్ మోడల్ పాఠశాల హాస్టల్ భవనాన్ని ప్రారంభించి వినియోగంలోకి తేవాలని రేగోడు మండల యువ నాయకుడు చెన్నయగారి చక్రపాణి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం రేగోడ్ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను తన టీం సభ్యులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ హాస్టల్ భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ ను కోరారు. అక్షయ పాత్ర నుండి వస్తున్న భోజనాన్ని తిని, ఆహార నాణ్యతను పరిశీలించి,సంతృప్తి వ్యక్తం చేయడంతో అక్షయ పాత్ర ఫౌండేషన్ వారిని అభినందించారు. విద్యార్థులందరూ భోజన సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మోడల్ పాఠశాల యాజమాన్యం కోరిక మేరకు స్టేజి పైకప్పు నిర్మాణాన్ని తన సొంత ఖర్చులతో నిర్మిస్తానని, పాఠశాల సమయంలో విద్యార్థులు బయటకి రాకుండా చూడాలని పాఠశాల యాజమాన్యాన్ని కోరారు.

# పల్లెలపై చలి పంజా

### పిల్లలు, వృద్ధులు, గర్భిణులు జాగ్రత్త..!

**నంగునూరు, నవంబర్ 19 (జనంసాక్షి)**

ఈ ఏడాది చలికాలం హఠాత్తుగా ఒకేసారి తీవ్రంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో పలు జాగ్రత్తలు తీసుకోకుంటే పలు వ్యాధుల బారిన పడే అవకాశముంది. చలికాలం మొదలైంది. రాత్రి, ఉదయం వేళల్లో చల్లగాలులు వీస్తున్నాయి. చిన్న పిల్లలకు కష్టంగా మారుతుంది. పెద్దలు కొంతవరకు చలిని తట్టుకోగలిగినా, పిల్లల శరీరం చాలా సున్నితంగా ఉండటంతో తక్షణమే ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ. సాధారణ జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలు ఈ కాలంలో ఎక్కువగా కనిపిస్తాయి. ముఖ్యంగా ఐదేళ్ల లోపు పిల్లలకు చలి ప్రభావం మరింతగా ఉంటుంది. అందుకే ఈ సమయంలో తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా అవసరం. చర్మ సంరక్షణ కూడా చలికాలంలో చాలా ముఖ్యం. చిన్నారుల చర్మం పెద్దల చర్మంతో పోలిస్తే మరింత సున్నితంగా ఉంటుంది. చలివల్ల అది త్వరగా డ్రై అవుతుంది. రోజూ మాయిశ్చరైజర్ రాస్తే చర్మం పొడిబారకుండా, చిగుళ్లు, పగుళ్లు రాకుండా ఉంటుంది. బయటకు వెళ్లే సమయంలో సన్‌స్క్రీన్, లిప్‌బామ్ వాడటం మంచిది. పిల్లల ఆరోగ్యానికి నిద్ర చాలా కీలకం.. పిల్లల గదిలో ఉష్ణోగ్రత సమతుల్యంలో ఉండేలా చూసుకోవాలి. చలి ఎక్కువగా ఉందని బాగా వేడి చేసిన నీళ్లు, ఆహార పదార్థాలు ఇవ్వడం ప్రమాదకరం. బాడీ టెంపరేచర్‌కు సరిపోయే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. దుస్తుల విషయంలో పెద్దగా



మందమైన స్వెట్టర్ల కంటే తేలికపాటి దుస్తులను లేయర్లుగా వేయడం మంచిది. ఇది పిల్లలకు కంఫర్ట్‌గా ఉండటమే కాకుండా, శరీర ఉష్ణోగ్రత సరిగ్గా ఉంచేందుకు సహాయపడుతుంది. తలకు టోపీ, చేతులకు గ్లౌజులు, పాదాలకు సాక్స్ వంటి రక్షణ దుస్తులు తప్పనిసరిగా వేయాలి. రాత్రి వేళ గదిలో చల్లగాలి రానివ్వకూడదు. చలికాలంలో పిల్లలు, వృద్ధులు, గర్భిణుల్లో శ్వాసకోశ, ఆస్తమా, జలుబు, వైరల్ ఫీవర్, వంటి వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయని పలువురు తెలిపారు. చలి ఎక్కువగా ఉన్నప్పుడు వృద్ధులు వీలైనంత బయటకు రాకపోవడమే మంచిదని చెప్పారు. దుప్పట్లు, చలికోట్లు వంటివి ధరించాలని, చిన్నపిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. వారు న్యుమోనియా వ్యాధి బారిన పడకుండా దానికి



సంబంధించిన టీకాలు వేయించి, పరిశుభ్రత పాటించాలన్నారు. శ్వాసకు సంబంధించిన వ్యాయామం, యోగా, వాకింగ్ వంటి అభ్యసనాలు చేయాలని ఆమె సూచించారు.

ఆరోగ్యం : చలికాలంలో గర్భిణులు హిమోగ్లోబిన్ తక్కువ కాకుండా చూసుకోవాలని, కాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. సంబంధిత మాత్రలు వాడాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించాలని తెలిపారు. శ్వాసకోశ, ఆస్తమాతో పాటు చలిలో ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు వైద్యుల సలహా మేరకు మెడిసిన్స్ తీసుకోవాలని వెల్లడించారు.

ఆహారం : ఉదయం లేవగానే గోరువెచ్చని నీటిలో తేనె, నిమ్మరసం కలిపి తీసుకుంటే శరీరానికి చాలా మంచింది. రోగ నిరోధక శక్తి పెంచే, సి విటమిన్ ఉండే ఉసిరి, నిమ్మ, ప్రొటీన్ కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలి. వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలి. అప్పుడే వండిన, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలి. తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలి.

## నిరుపేదల అభ్యున్నతికి కృషి చేసిన ఉక్కుమహిళ ఇందిరాగాంధీ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :** నిరుపేదల అభ్యున్నతికి కృషి చేసిన ఉక్కుమహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు అన్నారు. బుధవారం భారతదేశపు మొట్ట మొదటి మహిళా ప్రధాన మంత్రి , ఉక్కు మహిళా ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా డీసీసీ కార్యాలయం రెడ్ హౌస్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ అంజద్ అలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలను



తీసుకువచ్చి నిరుపేదల అభ్యున్నతికి వెన్నుదన్నుగా నిలిచి, ఉక్కు మహిళగా పేరుగాంచారని గుర్తు చేసారు. గరీబి హటావో అని నినదించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమి లేని నిరుపేదలకు సాగు భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటుబడ్డారని పేర్కొన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి నిరుపేదలకు బ్యాంకు సేవలను అందుబాటులో తెచ్చారన్నారు. హరిత విప్లవం తీసుకొచ్చి పంటలు దిగుబడి పెంచి అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి ఇందిరాగాంధీ అని అన్నారు. ఇందిరాగాంధీ కుటుంబం పూర్తిగా ప్రజాసేవకై ప్రాణాలర్పించారని అన్నారు. ధీరశాలి అయిన ఇందిరాగాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్ననాయక్, దండుమైసమ్మ టెంపుల్ చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చింతమల్ల రమేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, నాగుల వాసు, పందిరి మల్లేష్, కుందమల్ల శేఖర్,రావుల రాంబాబు,ఆలేటి మాణిక్యం, తన్వీర్, గందూరి రమేష్, సిరివెళ్ల శబరినాథ్, పంతంగి దశరథ, అన్నమయ్య రాము, బొజ్జ సంజయ్, ఉట్కూరు దివ్య, కనుకు వెంకన్న, సాజిద్, ఆయుబ్ ఖాన్, దైదా రవి తదితరులు పాల్గొన్నారు.



## మా భూమిని కాజేశారు

### చర్యలు తీసుకోని ఆర్డిఓపై మానవ హక్కుల సంఘంకు ఫిర్యాదు

### ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన

**తూప్రాన్ నవంబర్ 19 (జనంసాక్షి) :** నకిలీ పాస్ పుస్తకాలతో తన భూమిని కాల్ చేసిన చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన ఆర్డిఓ పట్టించుకోకపోవడంతో ఆర్డీవో పై జిల్లా కలెక్టర్కు మానవ హక్కుల సంఘం కు ఫిర్యాదు చేసినట్లు మహిళా రైతు దోమల లక్ష్మి తెలిపారు.



మనోహరాబాద్ మండలం వెంకటాపూర్ అగ్రహారం గ్రామానికి చెందిన మహిళా రైతు దోమల లక్ష్మీ కుటింబికులు ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నంబర్ 317 లో ఉన్న 19.5 గుంటల తమ భూమి పై ఫేక్ హెచ్.ఆర్.సి సర్టిఫికెట్ తయారు చేసి భూమి ని కాజేశారని న్యాయం చేయాలని 3 సంవత్సరాలుగ ఆర్డిఓ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన చెందారు. ఫేక్ హెచ్.ఆర్.సి ని రద్దు చేసి తమ భూమిని తమకు ఇవ్వాలని 3 సంవత్సరాల నుండి తిరుగుతున్న పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 3 గంటలుగా ఆర్డీవో కార్యాలయంలో భోరున విలపిస్తూ ఆందోళన కు దిగిన బాధిత కుటింబికులు. వారు మాట్లాడుతు.. ఆర్డిఓ తహశీల్దార్ అధికారులు తమకు అన్యాయం చేస్తున్నారని బోరున విలపించారు. 2023 నుండ ఆర్డిఓ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నాడని, హెచ్.ఆర్.సి, లోకాయుక్త, ఎస్సి.ఎస్టీ, సీ.సీ.ఎల్ , జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేశామని చెప్పారు. కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి విసిగి పోయామని, అయిన ఆర్డిఓ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చెడుతున్నడని ఆందోళన వ్యక్తం చేశారు.

## మహబూబ్ నగర్ కలెక్టరెట్‌లో వైన్ షాప్‌కు రీ టెండర్

### మరో దరఖాస్తుదారుని ఎంపిక

**మహబూబ్ నగర్ బ్యూరో, నవంబర్ 19 (జనంసాక్షి) :** మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం నాడు నిర్వహించిన 16 నెంబర్ వైన్ షాపునకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు రీ లాటరీ నిర్వహించారు. ఈ దుకాణానికి నిర్వహించిన లాటరీలో 28 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ లాటరీలో 22 నెంబర్ గల జెట్టం శ్రీను ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఎక్సైజ్ అధికారి సుధాకర్, అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి నరసింహ రెడ్డి పాల్గొన్నారు. గత నెల 27న నిర్వహించిన లక్కీడిప్‌లో ఈ దుకాణం ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయురాలికి దక్కగా సీసీఎస్‌ఏ నిబంధనలకు ఇది విరుద్ధం కావడంతో దుకాణం వద్దని ఆమె ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోడంతో ఉన్నతాధికారులు సమ్మతించారు. ఈరోజు రీటెండరు చేపట్టాలని ఆదేశాలు రావడంతో కలెక్టర్ పర్యవేక్షణలో మిగతా 28 మంది దరఖాస్తుదారులకు లక్కీడిప్ తీసి ఎంపిక చేసినట్టు అధికారులు తెలిపారు.



# ప్రభుత్వ ధాన్యానికి రెక్కలు

**2900 టన్నుల ధాన్యం ఆగంచేసిన రైస్ మిల్లర్**

**తూ..తూ మంత్రంగా విజిలెన్స్ తనిఖీలు**

**శివ్వంపేట నవంబర్ 19 (జనంసాక్షి) :**

ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా రైస్ మిల్లర్లు ఇష్ట రీతిన వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. కొనుగోలు కేంద్రాల నుంచి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్ వాళ్లు తీసుకొని సివిల్ సప్లై శాఖ నుంచి 100 కిలోల ధాన్యాన్ని తీసుకొని 67 కిలోల రారా బియ్యాన్ని ఇచ్చేది ఉంది. లేకపోతే 68 కేజీల బైల్డ్ రైస్ ఇవ్వాల్సి ఉంది. కానీ శివ్వంపేట మండలం దొంతి గ్రామ శివారులో ఉన్న కామాక్షి రైస్ మిల్ వాళ్ళు గత రబీ సీజన్ లో వేలాది టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం దగ్గర తీసుకొని, ఇప్పటికి 2900 టన్నుల ధాన్యాన్ని పెండింగ్లో పెట్టి పక్కదారి పట్టించినట్లుగా తెలిసింది. ఇటీవల జిల్లా విజిలెన్స్ అధికారులు ఈ కామాక్షి రైస్ మిల్ లో నామమాత్రపు తానిఖీలు చేసి చేతులు దూలుపుకున్నారు. అయినా ఇప్పటివరకు మిల్లు వారు ప్రభుత్వానికి క్వింటాల్ రా రైస్ గానీ, టన్ను బాయిల్డ్ రైస్ కూడా ఇచ్చిన పాపాన పోలేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని పెద్ద





ఎత్తున, వేలాది లారీల వడ్లను ఈ రైస్ మిల్ కు అధికారులు తరలించారు. ఈ రైస్ మిల్ వాళ్లు ఆ ధ్యాన్యాన్ని బీయ్యంగా నూర్పిడి చేసి ఈ నాణ్యంగా వచ్చిన బియ్యాన్ని బయటకు విక్రయించి, అక్రమ మార్గంలో వస్తున్న రేషన్ బియ్యాన్ని అడ్డికీ పావు షేరు కాడికి కొనుగోలు చేసీ ప్రభుత్వానికి ఇచ్చే బియ్యంలో కలుపుతున్నారని, బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై శివంపేట ఉప తహాసిల్దార్ షఫీయోద్దీన్ సంప్రదించగా నాకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఇదే అంశంపై జిల్లా సివిల్ సప్లై మేనేజర్ జగదీశ్వర్ ను వివరణ కోరగా కామాక్షి రైస్ మిల్ వాళ్లు 2900 టన్నుల ధాన్యాన్ని పెండింగ్లో పెట్టింది వాస్తవమే అని ఆయన వివరించారు. దీనిపై రైస్ మిల్లు లో తానిఖీలు చేపట్టి ధాన్యం నిల్వలో తేడాలు ఉంటే చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా కామాక్షి రైస్ మిల్ ప్రారంభమై సంవత్సరం కూడా పూర్తి కాకుండానే పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు రావడం విశేషం, గత రబీ సీజన్లో ప్రభుత్వం నుంచి వేలాది టన్నుల ధాన్యాన్ని సేకరించి, ప్రభుత్వానికి బాకీ ఉన్న నిల్వలను ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ధాన్యం నిల్వలను తానిఖీ లకు వెళ్లిన అధికారులకు చూయిస్తుండటం కోస మేరుపు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఘన శ్రీకారం



**హైదరాబాద్, నవంబర్ 19 (జనంసాక్షి) :** మాజీ ప్రధానమంత్రి, దేశ చరిత్రలో అపూర్వ ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, మేయర్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తరువాత నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశంలో రాజకీయ అనిశ్చితి నెలకొన్న అత్యంత క్లిష్ట సమయంలో దేశాన్ని ముందుండి నడిపించిన ధీర నాయకురాలు ఇందిరా గాంధీ అని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించారని చెప్పారు. బ్యాంకుల జాతీయీకరణ, అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టం తీసుకువచ్చి పేదల కోసం భూముల పంపిణీ చేయడం, పేదలకు గృహాల నిర్మాణం– ఇవి అన్నీ ఇందిరమ్మ పాలనలోనే సాధ్యమైందని సీఎం విశ్లేషించారు. పాకిస్థాన్‌తో యుద్ధ సమయంలో దేశాన్ని కాపాడిన ధీశాలి ఇందిరమ్మ అని పేర్కొన్నారు. తర్వాత సీఎం రేవంత్ రెడ్డి పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరలను అందజేసి పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, మేయర్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి నిరంతర కృషి

**మణికొండ మున్సిపాలిటీలో రూ.121.50 కోట్ల అభివృద్ధి పనులు**

**స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**

**రాజేంద్రనగర్,నవంబర్19(జనం సాక్షి) :** సంక్షేమ అభివృద్ధ్యే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. బుధవారం మణికొండ మున్సిపాలిటీలో మణికొండ మున్సిపాలిటీలో రూ.121.50 కోట్ల అభివృద్ధి పనులను ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు స్థానిక రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అభివృద్ధి పనులుగా రూ.18 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునాతన నూతన మున్సిపాలిటీ భవనం,రూ100 కోట్ల పందెన్ వాగు అభివృద్ధి ప్రాజెక్టు, రూ.3.50 కోట్ల క్రికెట్ గ్రౌండ్ లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి యువతకు స్ఫూర్తిగా క్రికెట్ గ్రౌండ్, రూ99.50 ఓట్లతో పందెం సాగుపై స్ట్రోం వాటర్ డ్రైన్ ఏర్పాటుతో ఎక్కడ కూడా వర్షపు నీరు నిలవకుండా, దుర్వాసనతో పాటు, వాయు కాలుష్యం కలుషితం కాకుండా స్టోం వాటర్ డ్రైన్ ఉపయోగపడుతుంద న్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సభా వేదిక పైన ఆమె చిత్రపటానికి జయంతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీల అమలు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అహర్నిశలు కృషి చేస్తున్నారని ఉచిత బస్సు ప్రయాణం 100 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డులు, పేదలందరికీ ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గానికి జూనియర్ డిగ్రీ కళాశాల, 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని కోరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సంప్రదించి ఈ సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ప్రత్యేక అధికారి శ్రీనివాస్, కమిషనర్లు ప్రదీప్ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి,శరత్ చంద్ర, గుడిమల్కాపూర్ నార్సింగ్ ఏఎంసి చైర్మన్లు తలారి మల్లేష్ ముదిరాజ్, కోట వేణు గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు కావ్య శ్రీరాములు ,వందన, శైలజ, హైమాంజలి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కె. అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.